# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.


సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 బుధవారం 09అక్టోబర్ 2024

Digital Edition


## కేంద్ర హోంమంత్రి తో సీఎం భేటీ..



ప్రజా గొంతుక డెస్క్

తెలంగాణలో ఇటీవల సంభవించిన భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న మౌలిక సదుపాయాల పునరుద్ధరణ, మరమ్మతుల కోసం వెంటనే రూ.11,713 కోట్లు ఇవ్వాలని కేంద్ర హోంమంత్రి అమితేను ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కోరారు. సోమవారం ఇక్కడ అమితే ఆధ్వర్యంలో జరిగిన వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల సీఎంల సదస్సులో రేవంత్ పాల్గొన్నారు. అనంతరం కేంద్రమంత్రి నివాసానికి వెళ్లి ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆగస్టు 31 నుంచి సెప్టెంబరు 8వతేదీ వరకు కురిసిన భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టాన్ని హోంమంత్రికి వివరించి.. సాయం కోరారు. "రాష్ట్రంలో సంభవించిన వర్షాలు, వరదల కారణంగా 37 మంది ప్రాణాలు కోల్పోయారు. లక్షకుపైగా పశువులు, ఇతర మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. 4.15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. రహదారులు, కల్వర్టులు, కాజ్వేలు, చెరువులు, కుంటలు, కాలువలు ధ్వంసమయ్యాయి. వరదల సమయంలో తక్షణ సాయం కోసం రూ.5,438 కోట్లు విడుదల చేయాలని సెప్టెంబరు 2న లేఖ రాశాం.కేంద్ర బృందం పర్యటించి.. రూ.11,713 కోట్ల మేర నష్టం వాటిల్లిందని సెప్టెంబరు 30న నివేదిక సమర్పించింది. ఆ నిధులను వెంటనే విడుదల చేయించండి. 2024-25 సంవత్సరానికి సంబంధించి ఎస్ఆర్ఎఫ్ మొదటి, రెండో విడతల కింద తెలంగాణకు రూ.416.80 కోట్లను కేంద్రం విడుదల చేసింది. దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులకు విడుదల చేసే నిధులను ఎస్ఆర్ఎఫ్ నిధులతో ముడిపెట్టొద్దు" అని రేవంత్రెడ్డి విజ్ఞప్తి చేశారు.బుధవారం 09అక్టోబర్ 2024

## హర్యానా ఎన్నికలు అతిపెద్ద గుణపాఠం

ప్రజా గొంతుక డెస్క్ హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఆన్ఆద్మీ పార్టీ ఘోర పరాజయంపై పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రివాల్ స్పందించారు. 89 స్థానాల్లో ఒంటరిగా పోటి చేసిన ఆ పార్టీ ఒక్క స్థానంలో కూడా గెలవలేకపోవడంపై కేజీవాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆప్ మున్సిపల్ కౌన్సిలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హర్యానా ఎన్నికలు అతిపెద్ద పాఠాన్ని నేర్పాయని పేర్కొన్నారు. ఎప్పుడూ అతి విశ్వాసంతో ఉండకూడదనే విషయాన్ని ఈ ఫలితాలు మనకు నేర్పించాయని అన్నారు.'హర్యానాలో ఫలితాలను గమనిస్తే.. ఎన్నికల్లో అతి విశ్వాసం ఉండకూడదనేది మనకు నేర్పిన గుణపాఠం. ఎన్నికలు సమీపిస్తే వాటిని తేలిగ్గా తీసుకోకూడదు. ప్రతి స్థానం, ప్రతి ఎన్నిక కఠినమైనదే. గెలుపు కోసం తీవ్రంగా కష్టపడి పనిచేయాలి. అంతర్గత పోరు ఉండకూడదు.' అంటూ కేజీవాల్ పార్టీ నేతలు, కార్యకర్తలకు సూచించారు. కాగా ఇదే కేజీవాల్ హర్యానా ఎన్నికల్లో ప్రచారం చేస్తూ.. ఆప్ మద్దతు లేకుండా రాష్ట్రంలో ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదని అన్నారు.బుధవారం 09అక్టోబర్ 2024



## పవన్ కళ్యాణ్ పై పాల్ పోలీసులకు ఫిర్యాదు



ప్రజా గొంతుక డెస్క్

తిరుపతి లడ్డూ విషయంలో ఏపీడిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 100 కోట్ల మంది హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడారని, అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ కేఏ పాల్ సోమవారం పంజగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం పాల్ మాట్లాడుతూ లక్ష లడ్డూలు కల్తీ చేసి అయోధ్యకు పంపించారని అబద్ధపు మాటలు మాట్లాడారని, లడ్డూపై విచారణ జరిగిందే జూన్లో కాగా, అయోధ్య ప్రారంభోత్సవం జనవరిలో జరిగిందని కల్తీ ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు.14 సెక్షన్ల కింద ఫిర్యాదు చేశానని, ఆర్టికల్ 8 ప్రకారం ఆయన్ను వెంటనే ఉపముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని, లేదా ఆయనే స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పవన్కల్యాణ్కు ఎవరు స్క్రిప్ట్ ఇస్తే.. అది సినిమాలో మాదిరి చదువుతున్నాడని, గతంలోనే చెప్పినా వినిపించుకోలేదన్నారు. ఏపీ స్పీకర్, గవర్నర్, దేశ ప్రధాని, కేంద్ర హోంమంత్రి, ఛీఫ్ జస్టిస్, సీబీఐ అతనిపై విచారణ చేయాలని, వెంటనే పవన్కల్యాణ్ ఉపముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిపారు

## మహిళలకు రక్షణ కరువైంది..

ప్రజా గొంతుక డెస్క్



ఏపీలో కూటమి పాలనలో మహిళలకు రక్షణ కరువైందన్నారు వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి శ్యామల. మహిళ హోంమంత్రిగా ఉన్న రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు నిత్యకృత్యం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వ పెద్దల్లో చలనం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దసరా పండుగ మహిళా శక్తికి నిదర్శనంగా చెప్పుకుంటాం. ఇలాంటిది రాష్ట్రంలో హత్యలు, అత్యాచారాలు నిత్యకృత్యం అయ్యాయి. మహిళా హోంమంత్రిగా ఉన్న రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయి.పిఠాపురంలో జానీలు పేట్రేగిపోతున్నారు. బాలికపై లైంగిక దాడి జరిగింది. పుంగనూరులో అంజుమ్ కేసులో పోలీసులు సరిగా వ్యవహరించలేదు. ముందుగానే పోలీసులు స్పందిస్తే ఆ పాప బతికేది. వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ పుంగనూరు వెళు న్నారని తెలిసి కూటమి ప్రభుత్వం అక్కడ వాలి పోయింది. అప్పటి వరకు మంత్రులు కనీసం ఆవైపు తొంగి చూడలేదు. సాక్షాత్తూ సీఐ తల్లినే కిడ్నాప్ చేసి హత్య చేస్తే ఇక ఎవరికి చెప్పుకోవాలి అన్నారు.

## హర్యానాలో బీజేపీ కూటమిదే కశ్మీర్

ప్రజా గొంతుక డెస్క్



హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ మరోసారి ఘన విజయం సాధించింది. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల్లో బీజేపీ మ్యాజిక్ ఫిగర్ (46 స్థానాలు) దాటింది. కాంగ్రెస్ పార్టీ రెండో స్థానంలో నిలిచింది. దీంతో బీజేపీ మూడోసారి హర్యానాలో అధికారం చేపట్టనుంది. బీజేపీ భారీ విజయం సాధించటంతో హైకమాండ్ మళ్లీ హర్యానాకు సీఎంగా నయాబ్ సింగ్ సైనీకి ప్రకటించింది.ఇక.. ఇక్కడి ఆప్, జేజేపీ పార్టీలు ఒక్కసీటు కూడా గెలువలేదు. మంగళవారం ఓట్ల లెక్కింపులో ఒక సయయంలో బీజేపీ పలు స్థానాల్లో వెనకంజలో ఉన్నా.. అనూహ్యంగా ఫలితాలు బీజేపీకి ఏకపక్షంగా వచ్చాయి. దీంతో ఎగ్జిట్ పోల్స్ అంచనాలను బీజేపీ అనుకూలమైన తాజా ఫలితాల తలకిందులు చేశాయి.ప్రస్తుతం సీఎం హర్యానా సైనీ.. ఆరు నెలల ముందే సీఎం పీఠంపై కూర్చున్నా.. పార్టీని హర్యానాలో గెలిపించుకున్నారు. ఆశలు లేని స్థాయి నుంచి అనూహ్యంగా బీజేపీ విజయం సాధించింది. 1966 నుంచి హర్యానాలో ఏ పార్టీ కూడా వరసగా మూడు సార్లు అధికారం చేటపట్టలేదు. తాజాగా బీజేపీ ముచ్చటగా మూడోసారి గెలిచి ఆ ఆనవాయితీని బ్రేక్ చేసింది.జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో జమ్ము కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్- కాంగ్రెస్ కూటమి ఘన విజయం సాధించింది. ఇప్పటివరకు వెలువడిన మ్యాజిక్ ఫిగర్ స్థానాలను కూటమి గెలుపొందింది. ఇక్కడ బీజేపీ రెండో స్థానంలో నిలిచింది. ఆమ్ ఆద్మీ పార్టీ ఒక స్థానంలో విజయం సాధించింది. కాంగ్రెస్ కూటమిలో భాగస్వామ్య పార్టీగా ఉన్న సీపీఎం స్థానంలో గెలుపు. కాంగ్రెస్ ఆరు స్థానాల్లో విజయం సాధించింది. ఇక.. పీడీపీ కేవలం మూడు స్థానాలకు పరిమితమైంది. జమ్ము రీయన్లో కూటమికి బీజేపీ గట్టి పోటీ ఇచ్చింది.


## మా కుటుంబం మానసిక క్షోభకు గురైంది"

ప్రజా గొంతుక డెస్క్ సినీ జంట అక్కినేని నాగచైతన్య, సమంత విడిపోవడానికి మాజీ మంత్రి కేటీఆర్ కారణమంటూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్య లను అక్కినేని నాగార్జున తీవ్రంగా ఖండించారు. సినీ ఇండస్ట్రీ మొత్తం మంత్రి వ్యాఖ్యలను తప్పుబట్టింది. చివరకు కొండా సురేఖ వ్యాఖ్యలపై కోర్టును ఆశ్రయించారు నాగార్జున. క్రిమినల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై నేడు నాంపల్లి కోర్టులో పిటిషన్ విచారణ జరిగింది. ప్రొసిజర్ ప్రకారం పిటిషనర్ వాంగ్మూలాన్ని న్యాయస్థానం రికార్డు చేసింది. నాగార్జున స్టేట్మెంట్ తర్వాత సాక్షుల స్టేట్మెంట్లను రికార్డ్ చేసింది. కోర్టుకు నాగార్జునతో పాటు భార్య అమల, కుమారుడు నాగ చైతన్య, సుప్రియ, అట్ల వెంకటేశ్వర్లు, సుశాంత్ తల్లి, నాగార్జున సోదరి నాగసుశీల హాజరయ్యారు.సినిమా రంగం ద్వారా మా కుటుంబానికి మంచి పేరు ప్రతిష్ఠలు ఉన్నాయి. దేశ వ్యాప్తంగా మా కుటుంబం పట్ల ఆధారాభిమానాలు ఉన్నాయి. జాతీయ స్థాయిలో అనేక అవార్డులు వచ్చాయి. సినిమా రంగంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నాం. మా కుమారుడు విడాకులకు మాజీ మంత్రి కేటీఆర్ కారణం అని మంత్రి అసభ్యంగా మాట్లాడారు. అలా మాట్లాడం వల్ల మా పరువు ప్రతిష్ఠలకు భంగం వాటిల్లింది. మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. మంత్రి కొండా సురేఖ మాట్లాడిన మాటలు అన్ని అసత్య ఆరోపణలు. రాజకీయ దురుద్దేశంతో మంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. ఎంతో పేరు ప్రతిష్ఠలు ఉన్న తన కుటుంబం తీవ్ర మనో వేదనకు గురైంది. మంత్రి మాట్లాడిన మాటలు అన్ని టెలివిజన్ ఛానెల్స్లో ప్రసారం చేశాయి. అన్ని పేపర్స్ ప్రచురితం చేశాయి. దీని వల్ల మా కుటుంబం తీవ్ర మనోవేదనకు గురైంది. దేశ వ్యాప్తంగా మా కుటుంబంపై తీవ్ర ప్రభావం పడింది. ఇలా మంత్రి చేసిన వ్యాఖ్యల వల్ల మా కుటుంబానికి నష్టం జరిగింది. మా కుటుంబం మానసిక క్షోభకు గురైంది" అంటూ కోర్టుకు నాగార్జున స్టేట్మెంట్ ఇచ్చారు.



## కఠిన శిక్ష పడేలా చర్యలు..

ప్రజా గొంతుక డెస్క్ పిఠాపురం పట్టణానికి చెందిన మైనర్ బాలికపై మాధవపురం డంపింగ్ యార్డు దగ్గర జరిగిన అఘాయిత్యం గురించి తెలిసి చాలా బాధ కలిగిందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ సమయంలో అప్రమత్తమైన స్థానికులు నిందితుణ్ణి పట్టుకుని పోలీసులకు అప్పగించడంతో ఈ అఘాయిత్యం వెలుగులోకి వచ్చిందని, లేదంటే నిందితుడు తప్పించుకోవడానికి ఆస్కారం కలిగేదని అన్నారు. ఈ అమానుష చర్యను సభ్యసమాజంలోని ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు.'' ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలి. ఈ దుస్సంఘటన గురించి తెలిసిన వెంటనే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అధికారులను ఆదేశించాను. ప్రభుత్వపరంగా అన్ని విధాలా బాధితురాలికి, వారి కుటుంబ సభ్యులకు సహాయసహకారాలు అందచేస్తాము. ముద్దాయికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటాము. ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి. స్థానిక జనసేన నాయకులను కూడా ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి, సహాయం అందించాలని ఆదేశించాను" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.



## రైతులకి సోలార్ సిస్టం

ప్రజా గొంతుక డెస్క్ ఒక్క నిమిషం కూడా పవర్ పోకుండా చూస్తున్నామని, రైతులకి సోలార్ సిస్టం కూడా అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర అభివృద్ధి లో కరెంట్ పాత్ర చాలా ముఖ్యమైనదని, విద్యుత్ సిబ్బంది అధికారుల పాత్ర చాలా ప్రాధాన్యత వుంటుందన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. వ్యవసాయ పంపు సెట్ల ను నెలరోజుల్లోనే ఇస్తానని ఆయన తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ సిబ్బంది అధికారులు పొలం బాట పట్టాలని, ఇక్కడ విద్యుత్ సమస్య రాకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు.వరదల ప్రభావితం అయిన ఖమ్మంలో విద్యుత్ సమస్య లేకుండా చేసిన ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కార్మికులకు భట్టి విక్రమార్క అభినందనలు చెప్పారు. ఖమ్మం కలెక్టరేట్ లో విద్యుత్ శాఖ ఉన్నత అధికారులతో మంగళవారం డిప్యూటీ సీఎం సమావేశం అయ్యారు. రైతులకు పంటలతో పాటు పవర్ తో కూడా ఆదాయం వచ్చే విధంగా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరిస్తామన్నారు. గ్రామాల్లోని ఇండ్లపై కూడా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తాం. మధిర నియోజకవర్గంలోని సిరిపురం గ్రామంలో పైలట్ ప్రాజెక్ట్ ద్వారా పూర్తి స్థాయి సోలార్ పవర్ ను ఏర్పాటు చేశామన్నారు భట్టి.



# దేవి నవరాత్రుల ఆరవ రోజు అలంకారం

# గంగుల.అంజలి యాదవ్

అఖిల భారత అసంఘటిత కార్మికులు మరియుఉద్యోగుల కాంగ్రెస్ కేకే సి ఎవైస్ ఛైర్మెన్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి షేక్ షాకీర్:అక్టోబర్08: హైదరాబాద్




సకుంకుమ విలేప నామళిక చుమ్బి కస్తూరికాం సమన్దహసితేక్షణాం సవర చాప పాశాంకుశాం అశేష జనమోహిని మరుణ మాల్య భూషామ్బురాం జపాకుసుమ భాసురాం జపవిధౌ స్మరేదమ్బికాం లలితా త్రిపుర సుందరి దేవిదేవీ శరన్నవరాత్రుల శు భాకాంక్షలు.గంగుల అంజలి యాదవ్ అఖిల భారత అసంఘటిత కార్మికులు మరియుఉద్యోగుల కాంగ్రెస్ కేకే సి వైస్ ఛైర్మెన్

# రైస్ మిల్ పై విజిలెన్స్ అధికారుల

# దాడి రేషన్ బియ్యం స్వాధీనం.

**శివంపేట ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 08:**

మెదక్ జిల్లా. శివంపేట మండలం కొంతన్ పల్లి గ్రామంలో ఆంజనేయ రైస్ మిల్ పై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. రైస్ మిల్ ప్రాంగణంలో ఒక ఆటో, బొలెరో వాహనంలో ఉన్న 82 క్వింటల్లా రేషన్ బియ్యం ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రైస్ మిల్ యజమాని పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు

# లొంగిపోయిన మావోయిస్టులకు

# చెక్కులను అందజేసిన జిల్లా ఎస్పీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ ఇటీవల లొంగిపోయిన ఐదుగురు మావోయిస్టు సభ్యులకు రివార్డు నగదును చెక్కుల రూపంలో అందజేశారు.చర్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చెక్కులు అందజేసిన అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే మావోయిస్టులకు ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను,పునరావాస సహాయాన్ని అందించే విధంగా పోలీస్ శాఖ తరపున బాధ్యత తీసుకుంటామని తెలిపారు.కావున నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన నాయకులు,సభ్యులు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసి మెరుగైన జీవితాన్ని గడపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి టి.సాయి మనోహర్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చర్ల సీఐ రాజువర్మ మరియు ఎస్సై నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇటీవల లొంగిపోయి చెక్కులను అందుకున్న సభ్యుల వివరాలు 1).మడివి సోమమ్మఏసునీతఏగంగి %ఔ/శీ% లింగా, %=/శీ% పొట్ట మంగు %=వఝతీ౦%:4,00,000/-.2). మడకం లింగాఏరాకేష్ %హ/శీ% చుక్కా,%తీ/శీ% పొట్ట మంగు
%=వఝతీ౦%: 4,00,000/-.3). మడివి భద్రయ్యఏభద్రఏకృష్ణ %హ/శీ% భీమయ్య,%=/శీ% ఎర్రంపాడు
%=వఝతీ౦%:4,00,000/-.4). కట్టం పొజ్జయ్య %హ/శీ% గంగ, %=/శీ% పుట్టపాడు
%=వఝతీ౦%: 40,000/-.5). కల్ము బుద్ర %హ/శీ% దూల,%=/శీ% పుట్టపాడు
%=వఝతీ౦: 20,000/-.

# రోహిత్ రాజు ఐపీఎస్ చేతుల మీదుగా

# పాఠశాల ప్రారంభోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
శభాష్ చర్ల పోలీస్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని బూరుగుపాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాధమిక పాఠశాల భవనాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ప్రారంభించారు.మావోయిస్టు ప్రభావిత సరిహద్దు గ్రామమైన బూరుగుపాడులో శిథిలావస్థకు చేరిన గుడిసెలో చదువుకుంటున్న విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవడాన్ని గమనించిన చర్ల పోలీసులు వెంటనే శాశ్వత పాఠశాల భవనాన్ని నిర్మించడం జరిగింది.పోలీసులు తమ గ్రామానికి చేసిన సహాయాన్ని చూసి గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ గారికి మరియు ఇతర పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసి ప్రజలను అభివృద్ధి మార్గంలో ప్రయాణించేలా చేయడమే లక్ష్యంగా చేసుకొని జిల్లా పోలీసులు పనిచేస్తున్నారని అన్నారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటూ,వారిని కనీస సౌకర్యాలకు దూరం చేస్తూ నిషేధిత మావోయిస్టులు తమ స్వార్ధ ప్రయోజనాలకు ఆదీవాసీలను ఉపయోగించుకుంటున్నారని అన్నారు.మావోయిస్టు నాయకులు ఆదివాసి ప్రజలకు ఉపయోగపడేలా ఏ చిన్న కార్యక్రమాన్ని కూడా చేపట్టలేదని ఈ సందర్భంగా తెలియజేసారు.కేవలం వారి పబ్బం గడుపుకోవడానికి మాత్రమే ఆదివాసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ బలవంతంగా మీటింగ్ లకు తీసుకెళ్లి మైనర్లను,యువతీయువకులను తమ పార్టీలో చేర్చుకుని వారి చేత చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తున్నారని తెలిపారు.కావున నిషేధిత మావోయిస్టులకు ఎవరూ సహకరించవద్దని కోరారు.

# రైతులు వ్యవసాయ భూములు

# “కాపాడుకోవాల్సిన అవసరం ఉంది”

రైతుల వ్యవసాయ భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి పూర్తిస్థాయిలో ప్రయత్నిస్తున్న మోడీ ప్రభుత్వం
తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్
వరంగల్, అక్టోబర్ 08 (ప్రజా గొంతుక):






కర్ణాటక రాష్ట్రం బెంగళూరు సిటీ గాంధీభవన్లో రెండు రోజులపాటు జరుగుతున్న రైతుల జాతీయస్థాయి సమావేశాలకు హాజరైన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అక్టోబర్ 7, 8 తేదీలలో దక్షిణ భారతదేశ 5రాష్ట్రాల నుండి బెంగళూరు లో ఎస్ కె ఎం ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. దేశ ప్రజలకు ఆహారాన్ని అందిస్తున్న రైతుల యొక్క వ్యవసాయ భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వం కుట్రలను ఎప్పటికప్పుడు పసిగడుతూ.. దేశ రైతాంగాన్ని చైతన్యం చేయడానికి భారతదేశ దక్షిణాది రాష్ట్రాల నుండి ఆయా రాష్ట్రాలలో జిల్లాలలో ఉన్న రైతు సంఘాలు గ్రామీణ స్థాయిలో రైతులు, దేశవ్యాప్తంగా సంఘటితంగా చేస్తూ.. వ్యవసాయ భూములను కాపాడుకోవాల్సిన అవసరం రైతులకు ఉందని అన్నారు. అదే విధంగా రైతు పండించిన పంటలకు మద్దతు ధర చట్టబద్ధత చేయాలి. రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను పూర్తిగా వెనక్కి తీసుకోవాలని అదే విధంగా రైతులు సేద్యం చేసుకుంటున్న పోడు భూములకు హక్కుపత్రాలు ఇస్తూ.. ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను వీరికి వర్తింపచేసే విధంగా ఉండాలని, ఢిల్లీ రైతాంగ పోరాటంలో చనిపోయిన రైతు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్సగ్రెషియ ఇస్తూ.. వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని అన్నారు. మోడీ ప్రభుత్వం వ్యవసాయం నిర్వీర్యం చేయడానికి ఎరువులపై సబ్సిడీలను ఎత్తివేస్తూ.. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా, స్వామినాథన్ సిఫారసులను అమలు చేయకుండా చూస్తుందని అన్నారు. పూర్తిస్థాయిలో వ్యవసాయ రంగాన్ని దివాలా తీసే విధంగా మోడీ ప్రభుత్వం ప్రయత్నలకు పైన తెలిపిన అంశాలు అమలు చేయకపోవడం దీనికి నిదర్శనమని అన్నారు. రైతాంగం ఐక్యతగా ఉంటూ.. ఇట్టి ప్రయత్నాలను తిప్పి కొట్టవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా రైతాంగానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, రాష్ట్ర రైతు సంఘం నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా. మండల కేంద్రాలలో బతుకమ్మ సంబరాలు

# సంప్రదాయంగా నిర్వహించాలి.

అధికారుల సమీక్షా సమావేశం లో జిల్లా. కలెక్టర్ ఆదేశాలు.
ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. అక్టోబర్. 08.24



బతుకమ్మ వేడుకలను మండల, జిల్లా కేంద్రాలలో ఘనంగా సాంప్రదాయబద్ధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున కలెక్టరేట్ లోని మినీ సమావేశమందిరంలో బతుకమ్మ వేడుకలు నిర్వహణపై పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బతుకమ్మ వేడుకలను అధికారికంగా జిల్లాలో నిర్వహించాలని, మండల, జిల్లా కేంద్రాలలో మహిళలను పెద్ద ఎత్తున పాల్గొనే విధంగా చూడాలని, జిల్లా వ్యాప్తంగా ఘనంగా సంప్రదాయ రీతిలో పాటలు పాడుతూ బతుకమ్మ ఆటను ఆడే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులను బతుకమ్మ వేడుకల్లో భాగస్వాములు చేయాలని అన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకను పెద్ద ఎత్తున నిర్వహించాలని అన్నారు. చెరువులు, కుంటలు తదితర నీటి ప్రాంతాలలో గజ ఈత గాళ్లను నియమించాలని సూచించారు. బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో శానిటేషన్ పనులు, విద్యుత్ లైట్ లను, షామియానాలు, తదితర సౌకర్యాలు కల్పించాలని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారులను బతుకమ్మ వేడుకల్లో పాల్గొని విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. శాఖల వారీగా అవేర్నెస్ కార్యక్రమాలను కూడా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, డిఎస్పి నాగేశ్వర్ రావు, జిల్లా సంక్షేమ అధికారి బావన్న, జిల్లా ప్రణాళిక అధికారి రాజారాం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమీషనర్ సుజాత, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన నందికొండ మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :షేక్ షాకీర్: అక్టోబర్ :08 నాగార్జునసాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజక వర్గం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డికి పుట్టినరోజు సందర్భంగా నందికొండ మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

## ఎమ్మెల్యేకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ అన్నపూర్ణ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :షేక్ షాకీర్: అక్టోబర్ :08 నాగార్జునసాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజక వర్గం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డికి పుట్టినరోజు సందర్భంగా నందికొండ మున్సిపాలిటీ చైర్మన్ అన్నపూర్ణ కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే జై వీర్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

# కొలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకల్లో హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎన్.ఎమ్.సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చలో కలెక్టరేట్ ముట్టడి, డీఎస్సీ లో మాదిగలకు అన్యాయం బొజ్జ చిన్న మాదిగ

ప్రజా గొంతుక న్యూస్: నల్గొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 08



మహాజన నేత మందకృష్ణ మాదిగన్న ఆదేశాల మేరకు ఎస్సీల వర్గీకరణ చేయకుండా ఉద్యోగుల భర్తీ చేస్తూ మాదిగలకు ఇచ్చిన మాటను విస్మరించి మాదిగలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈనెల 9న జరుగు చలో కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయడం కోసం ఈరోజు నిడమనూరు మండలం, బంకాపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు ఆకారపు వెంకన్న ( వెంకీ) మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ నలగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి,బొజ్జ చిన్న మాదిగ హాజరై మాట్లాడుతూ 9,వ తారీకునా నిడమనూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి అధిక సంఖ్యలో మాదిగలు, మాదిగ,ఉప కులాలు విద్యార్థులు, నిరుద్యోగులు,హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ...బూడిద గిరి. బొంగరాల శ్రీను పందుల శ్రీను,ఎస్.కె జాన్ దొరపల్లి వెంకటయ్య బొల్లంపల్లి చిన్న వెంకటయ్య కొండ మహేష్, ప్రశాంత్ బుషి అంజయ్య దోరేపల్లి కొండల్ వేముల లక్ష్మయ్య మాదిగలు. మరియు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర జలశక్తి అభియాన్ కింద పనులను పరశీలన నిమిత్తం కామారెడ్డి జిల్లా కు వచ్చిన కేంద్ర పవర్ మినిస్ట్రీ అధికారి కరుణాకరన్.

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. అక్టోబర్. 08.24.



జిల్లాలో జలాశక్తి అభియాన్ క్రింద చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించడానికి కేంద్ర పవర్ మినిస్ట్రీ డిప్యూటీ సెక్రటరీ బెంజమెన్ కరుణాకరన్ జిల్లాలో మూడు రోజుల పాటు పర్యటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. జిల్లాలో జలశక్తి కార్యక్రమం క్రింద వివిధ శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై మంగళవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంబంధిత అధికారులు వివరించారు. గ్రామీణాభివృద్ధి, గ్రౌండ్ వాటర్, అటవీ, నీటి పారుదల, వ్యవసాయం, ఉద్యానవనం శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ఆయా శాఖాధికారులు వివరించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపడుతున్న కార్యక్రమాల గురించి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్ వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త ఆచార్య శ్రీకృష్ణ పవార్, అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అటవీ అధికారిని నిఖిత, జడ్పీ సిఈఒ చందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, జిల్లా ఉద్యాన అధికారిని జ్యోతి, గ్రౌండ్ వాటర్ అధికారి సతీష్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించండి.ట్రాఫిక్ ఎస్ ఐ నరేష్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మీ కుటుంబం మీ కోసం వేచి చూస్తుంది అతి వేగం ఆనందంగా వున్నా నియంత్రణ కోల్పోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి .తద్వారా మిమ్మల్ని నమ్ముకుని మీ మీద ప్రేమ పెంచుకునే వారిని బాధ పెట్టె వారు అవుతారు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని ట్రాఫిక్ రూల్స్ పాటించండి కొత్తగూడేం ట్రాఫిక్ ఎస్ ఐ నరేష్ ప్రమాదాలను నివారించండి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి ప్రజలను ఇబ్బందులు పెట్టి ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటాం ప్రతి ఒక్కరు బైక్ నెంబర్ ప్లేట్ ధరించాలి అధిక వేగంతో డ్రైవ్ చేయకండి. సెల్ ఫోన్ మాటడుతూ డ్రైవ్ చేయకండి. స్కూల్ జోన్స్ లో అతి జాగ్రత్తగా వెళ్ళండి. స్కూల్ ఆటోస్ లో ఎక్కువ మంది పిల్లల్ని కుక్కేయ్యకండి. మద్యం తాగి వాహనాలను డ్రైవ్ చేయకండి. బైక్ పై ట్రిపుల్ రైడింగ్ చేయకండి. నో పార్కింగ్ లో వాహనాలు నిలపకండి. జంక్షన్ రోడ్స్ లో నెమ్మదిగా వెళ్ళండి.కార్నర్ రోడ్స్ లో నెమ్మదిగా వెళ్ళండి స్పీడ్ బ్రేకర్స్ వద్ద ఆగి వెళ్ళండి మొత్తంగా టౌన్ లిమిట్స్ లో (ఊరిలో) 25/30 దాటి స్పీడ్ లో వెళ్ళకండి.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సిందే.

# బి పి ఆర్ ,వై డి ఆర్ ఆధ్వర్యంలో దేవినవరాత్రుల పూజా కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి షేక్ షాకీర్ అక్టోబర్ 08:నాగార్జున సాగర్ నియోజక వర్గం



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం కొంపల్లిలో బీపీఆర్,వై డి ఆర్ ఆద్వర్యంలో దేవి నవరాత్రుల పూజ కార్యక్రమం లో పాల్గొన్న బి పి అర్ మరియు వై డి ఆర్ అధ్యక్షులు గడ్డం సజ్జన్ మరియు జీనకల మణికంఠ.మునగాల వెంకన్న.కోడుమూరు కిషోర్. శ్రీరామదాసు చంటి. చందు. పాతనబోయిన తేజ.గడ్డం శ్రవణ్ .జినకల యాదయ్య. దేవాలయ .ఆలయ కమిటీ చైర్మన్ కుంచకూరి రాజయ్య. మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# కొప్పోలులో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు.

**ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు**



ఆయిల్ పామ్ పంట రైతులకు లాభాల పంట అని ఈ పంటను రైతులు పెద్ద ఎత్తున సాగు చేసి అధిక లాభాలు పొందాలని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి వివిఎస్ సాయిబాబా అన్నారు.మంగళవారం గుర్రంపోడు మండలం కొప్పోలు రైతు వేదిక భవనంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆయిల్ పామ్ పంట గురించి రైతులకు అవగాహన సదస్సులో ఆయిల్ ఫామ్ సాగుకు సంబంధించి పలువురు అధికారులు మాట్లాడారు.హెచ్ ఆర్ ఎస్ కొండమల్లేపల్లి సీహెచ్ రాజా గౌడ్ మాట్లాడుతూ.. ఆయిల్ పాం సాగులో వచ్చే చీడపీడలు జాగ్రత్తల గురించి వివరించారు. ప్రస్తుతం ఉన్న రేటు టన్నుకు 17 వేల 43 రూపాయలు ఇది సాగు చేసే రైతులకు మంచి శుభవార్త అని వీవిఎస్ సాయిబాబా తెలిపారు.ఎరువుల యాజమాన్యం నేలలు నీటి లభ్యత తదితర అంశాలను రైతులకు వివరించారు.పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ బి యాదగిరి మాట్లాడుతూ.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆయిల్ ఫామ్ 15 వేల ఎకరాల్లో సాగులో ఉందని త్వరలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కూడా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ డి హెచ్ ఎస్ శ్రీనివాస్,అనుముల క్లస్టర్ ఉద్యాన అధికారి కే మురళి, మునుగోడు క్లస్టర్ అధికారి విద్యాసాగర్,మిర్యాలగూడ అధికారి షేక్ నసీమా,దేశి ప్రోగ్రాం కోఆర్డినేటర్ లక్ష్మయ్య, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ డిజిఎం యాదగిరి,జిల్లా మేనేజర్ రవీందర్ రెడ్డి,మైక్రో ఇరిగేషన్ సిబ్బంది, గుర్రంపోడు మండల రైతుల ఉత్పత్తిదారుల కంపెనీ అధికారి కట్టెబోయిన వెంకటేశ్వర్లు, మండలంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోడు సాగుదారులకు హక్కు పత్రాలు కల్పించాలి

పోడు సాగుదారులపై ఫారెస్ట్ దాడులు ఆపాలి
పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్
ప్రజగొంతుక అక్టోబర్ 8 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి





అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంలో ఎన్నికలకు ముందు పొడుభూములకు శాశ్వత పరిస్కారం చూపి మిగిలివున్న పోడు సాగుదారులకు పట్టాలు ఇస్తానని వాగ్దానం చేసిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సాగుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు.మంగళవారం నాడు మాదారం లో జరిగిన శాఖ మహాసభ లో పాల్గొని మాట్లాడుతూ.గత పాలకవర్గాలు మాదిరి ఇప్పటి ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇవ్వకపోతే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.ఇంకా అర్హత ఉండి గత నలభై సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్న భూమికి అధికారుల నిర్లక్ష్యం వలన చాలామంది సాగుదారులకు హక్కు పత్రాలు రాలేదని నేటికీ వారిపై పారెస్ట్ అధికారులు నిర్భంధం విదిస్తూ సాగుకు ఆటంకం కలిగిస్తున్నారని పట్టాలు రాలేదని సాకు చూపించి పారెస్ట్ అధికారులు సాగుదారులనుండి భూమినీ బలవంతంగా తీసుకునే కుట్ర చేస్తున్నారని,ఈ రకమైన చర్యలకు ప్రభుత్వం మద్దతునిస్తుందనే అనుమానం కలుగుతున్నదని ఇదే వాస్తవమైతే పోడు సమస్యను అజెండాగా తీసుకొని గతంలో మాదిరి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన,పోరాటలకు సిద్ధం అవుతామని అన్నారు.స్థానిక సంస్థలలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని,గ్రామపంచాయితీ లకు వెంటనే ఎన్నికలు జరిపి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ,మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,నాయకులు ఊకంటి రవికుమార్,పొడియం వెంకటేశ్వర్లు,గౌరి నాగేశ్వరరావు,రావుజా,వినోద్,వెంకట్రావు,ఇందిర,నీలా,నాగబాబు,సత్యం మరియు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఆరవ రోజు విశాలాక్షి రూపంలో అమ్మవారు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్





యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల పట్టణ కేంద్రంలోని శివాజీ యూత్ అసోసియేషన్ గాంధీ పార్క్ మరియు వలిగొండ రోడ్డు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు శ్రీ విశాలాక్షి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారుప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని నిత్యం ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కోరారు.శివాజీ యూత్ మరియు వెంకటేశ్వర స్వామి దేవాలయం వారి కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం చైర్మన్ వేన్ రెడ్డి రాజు వారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, రామాలయ గుడి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, కౌన్సిలర్ శ్రీమతి తాడూరి శిరీష పరమేష్, బొడిగె బాలకృష్ణ,శివాజీ యూత్ కమిటి అధ్యక్షులు ముత్యాల హనుమంత్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, మొగుదాల రమేష్, సుర్కంటి మహేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీమతి శ్వేత ప్రియాంక, మునుకుంట్ల సత్యనారాయణ, బత్తుల విప్లవ్, ఉడుగు మల్లేష్, సంధగల్ల నాగరాజు, చిలువేరు శ్రీశైలం, ఆకుల శ్రీకాంత్ కానుగు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాశక్తి అమ్మవారిని దర్శించుకున్న మారుతి కిరణ్ బూనేటి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి కరీంనగర్ లోని శ్రీ శ్రీ మహాశక్తి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని కరీంనగర్ లోని శ్రీశ్రీ మహాశక్తి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.తదనంతరం దేవాలయ ప్రాంగణంలో భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు భవాని మాత దీక్షలో ఉన్న బండి సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి దేవి నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.



# యువత స్వయం ఉపాధి రంగంలో రాణించాలి

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిఎస్.ఆంజనేయులు కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ ఉమ్మడి గ్రామ పంచాయతీ పరిధిలోని కిచ్చన్న కుంట తండాకు చెందిన నెహ్రూ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాయిరాం టెంట్ హౌస్ నూతన షాపును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిఎస్.ఆంజనేయులు ముదిరాజ్,మాజీ ఉపసర్పంచ్ దేశ్ముఖ్ చంద్ర భూపాల్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి రంగంలో రాణించి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు.కేవలం ప్రభుత్వ ఉద్యోగాలే రావాలని ఏమి లేదు. కాబట్టి వ్యాపార రంగంలో రాణించాలంటే ప్రతిభ ఉంటే చాలని కొనియాడారు.తర్వాత నెహ్రూ నాయక్ నూతన షాప్ ఓపెనింగ్ కు వచ్చిన ముఖ్య అతిథులకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో భీమ్లా నాయక్,తేజ నాయక్,బాలు నాయక్,గోపాల్ నాయక్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# పుణ్యక్షేత్రాలు దర్శించుకున్న.

మాజీ జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి.

వలిగొండ అక్టోబర్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల%శీ% మాజీ జడ్పీటీసీ వాకిటి పద్మ ఆనంతరెడ్డి పుణ్యక్షేత్రాలు పూరిజగన్నాథ దేవాలయం. కాశి దేవాలయం అయోధ్య రామ మందిరం అలహాబాద్ లో త్రివేణి సంగమం పుణ్యక్షేత్రాలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి దైవదర్శనం చేసుకున్నారు . మంగళవారం.భువనగిరి శాసనసభ్యులు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి వలిగొండ మండల కేంద్రంలో శాలువాతో సన్మానం చేసి లడ్డు ప్రసాదం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి. అరూరు గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ .బత్తిని సహదేవు. తుమ్మల శ్రీనివాస్. . పాల్గొన్నారు..



# శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ 128 డివిజన్ పరిధి భగత్ సింగ్ నగర్, కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలోని ఇంద్ర సింగ్ నగర్ లో ప్రతిష్టించిన దుర్గమాత అమ్మవారి మండపాలను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ సందర్శించి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ను ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టి లక్ష్మారెడ్డి, భగత్ సింగ్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనాథ్ రావు, బుచ్చిరెడ్డి, వరదరాజు, ప్రేమ్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, నారాయణరెడ్డి, ఇంద్రసింగ్ నగర్ కాలనీ అధ్యక్షులు భూషణం గౌడ్, అప్పారావు, రాజశేఖర్, భాస్కర్, శ్రీనివాసులు, సత్తయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



# వలిగొండ బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ అక్టోబర్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రంలో బ్రిడ్జి మరమత్ పనులను మంగళవారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి పనులను పూర్తిచేయాలని. కాంట్రాక్టర్ అధికారులను ఆదేశించారు



# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ సాయిహిల్స్ లో అన్నప్రసాద కార్యక్రమం

**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గాజులరామారం డివిజన్ పరిధిలో ని మహాదేవపూర్ లోని శ్రీ సాయి హిల్స్ లో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి మండపంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదం కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ప్రతేక పూజలు నిర్వహించారు.. అమ్మవారి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై మెండుగా ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏ వెంకటేష్,జి సంతోష్,వి మురళి,బి రాజు,పి మురళి కృష్ణ,వి వీరన్, కె నిరంజన్, గరదాసు అనిల్ కుమార్, కిరణ్ కుమార్, మొగిలి,శివ, తదితరులు పాల్గొన్నారు.




# రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు వితరణ

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం వ్యవస్థపకులు.డి ఎన్ కుమార్ సారద్యం లో ఆయన కుమారులు స్వర్గీయ రాహుల్ జయంతి సందర్బంగా చర్ల మండలం లోని మారుముల గిరిజన గ్రామం అయిన రామచంద్ర పురం లోని 34 కుటుంబాలకు రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం అధ్యాపక బృందం సుమారు 90 వేల రూపాయలు విలువ చేసే నిత్యవసర సరుకులను వితరణ చేశారు.ఈ సందర్భంగా రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం ప్రధానోపాధ్యాయులు వర్మ రాజు మాట్లాడుతూ రాహుల్ విద్యాలయం వ్యవస్థాపకులు డాక్టర్ .డి ఎన్ కుమార్, డాక్టర్ ప్రతిభ దంపతుల కుమారుడు రాహుల్ జయంతి రోజు ఈ వితరణ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు.వర్షాలు విపరీతంగా రావడం తో రామచంద్ర పురం గ్రామస్తులు దాదాపు నెలరోజుల పాటు ఆ గ్రామస్తులకు మన వంతుగా సహాయం చేయాలని డిఎన్ కుమార్ చెప్పటం తో ఆయన తో పాటు మా ఉపాధ్యాయ బృందం, మా విద్యార్థులు అందరూ సహకరించడం తోనే ఈ కార్యక్రమం విజయవంతం అయిందని అన్నారు.కాగా గత నెలలో సైతం రాహుల్ విద్యాలయం ఖమ్మం వరద బాధితులకు లక్ష రూపాయలు వితరణ ఇవ్వడం తెలిసినదే.ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేసిన ఉపాధ్యాయ బృందంను, సహకరించిన విద్యార్థులను రాహుల్ విద్యాలయం వ్యవస్థాపకులు డాక్టర్ డి.ఎన్ కుమార్, డాక్టర్ ప్రతిభ లతో పాటు ఎడ్యుకేషనల్ డైరెక్టర్ టీ.వి.పి.సి శాస్త్రి, తల్లిదండ్రులు పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం ఉప ప్రాధనోపాధ్యాయులు థాంక్యా నరసింహారావు,గుమ్మడి భారతి, ఉపాధ్యాయులు గురజాల రామారావు,బిట్రగుంట క్రాంతి కుమార్,షేక్ ఉస్మాన్,కొంగూరి ప్రదీప్,మీసాల మాధురి, ఇనుప కోళ్ల శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.





# భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నల్గొండ జిల్లా ఇంచార్జ్ గా కుర్ర గోపి యాదవ్ నియామకం

నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్
ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో

భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నల్గొండ జిల్లా ఇంచార్జ్ గా కుర్ర గోపి యాదవ్ నియమితులయ్యారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెంకట్రాంపురం గ్రామానికి చెందిన కుర్ర గోపి యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ నియామక ఉత్తర్వులను అందుకున్నారు.ఈ సందర్భంగా, గిద్దె రాజేష్ మాట్లాడుతూ, కుర్ర గోపి యాదవ్ చిన్న వయస్సులో వికలాంగుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని, ఈ విధంగా ఆయన నల్గొండ జిల్లాలో ఇంచార్జ్ గా నియమితులవడం ఒక శుభపరిణామం అని పేర్కొన్నారు.అలాగే, ఆయన సేవలను రాష్ట్ర కమిటీ గుర్తించిందని, కుర్ర గోపి యాదవ్ వికలాంగుల హక్కుల పోరాటంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ కేంద్రంగా జరిగే నిరసన కార్యక్రమంలో కుర్ర గోపి యాదవ్ ముఖ్యపాత్ర పోషించే అవకాశం కల్పిస్తామని ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలు త్వరలో ప్రకటించబడుతాయని, కనుగొనబడిన అవకాశాలను కుర్ర గోపి యాదవ్ సద్వినియోగం చేసుకోగలుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.



# అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేతో మాట్లాడి న. చిట్టేడి జనార్దన్ రెడ్డి.

**వలిగొండ అక్టోబర్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి**



వలిగొండ మండలంలోని పలు గ్రామాలలో సమస్యలపై అలాగే అరూరు గ్రామంలోని రోడ్ల అభివృద్ధి పనులపై మంగళవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం. అనిల్ కుమార్ రెడ్డితో. మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు చిట్టేడి. జనార్దన్ రెడ్డి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి సమస్యలపై వివరించారు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి తొందరలో అభివృద్ధి పనులను చేపడతామని అన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో బండారు నరసింహారెడ్డి తుమ్మల శ్రీనివాస్ చిలకమర్రి కనకాచారి ఆవుల స్వామి చెమయ్య. బై కానీ.ముత్యాలు బండి రవికుమార్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# మహిళా శక్తి కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె

**5 కోట్ల 78 లక్షల రుణాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె**

**ప్రజగొంతుక అక్టోబర్ 8 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి**



అశ్వారావుపేట నియజకవర్గం దమ్మపేట మండల కేంద్రంలో గల టీ డబ్ల్యూ ఆర్ ఎస్ పాఠశాల ఆవరణంలో ప్రభుత్వం బ్యాంకు లింకేజీ ద్వారా స్వయం సహాయక బృందాలకు మంజూరు చేసిన నిధుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అశ్వారావుపేట నియజకవర్గం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.ముందుగారాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా నియోజకవర్గ మహిళలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మండలంలోని 57 గ్రామాలలో ఉన్న 1333 స్వయం సహాయక బృందాలలో ముందుగా మంజూరైన మీసేవ సెంటర్లు,పాడి పరిశ్రమ,మహిళలకు కుట్టు మిషన్లు,పెరటి కోళ్ల పెంపకం,మైక్రో ఎంటర్ప్రైజెస్,చేపల పెంపకం,ఫుడ్ కోర్ట్,అమ్మ ఆదర్శ పాఠశాలలు మొదలగు యూనిట్లకు మంజూరైన 5 కోట్ల 78 లక్షల రూపాయల చెక్కును సంబంధిత సంఘాలకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా అందించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.మండలంలోని స్వయం సహాయక బృందాలకు బ్యాంక్ లింకేజ్ ద్వారా ప్రభుత్వం 30 కోట్ల రూపాయలు కేటాయించిందని ప్రతి స్వయం సహాయక బృందాల అభివృద్ధికి ఈ నిధులు కేటాయించటం జరుగుతుందని,ఈ నిధులను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా బలోపేతం అవ్వాలని ఈ నిధులు సక్రమంగా వినియోగించుకుని మంచి గుర్తింపు తెచ్చుకుంటే తన నిధుల నుంచి మరొక కోటి రూపాయలు అదనంగా స్వయం సహాయక బృందాల అభివృద్ధి కి అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,అధికారులు,స్వయంసహాయక బృందాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ నుండి నిన్ను తరిమి కట్టే రోజులు వస్తాయ్

**ఆదివాసి కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ శ్రీను నాయక్**

**ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో**



బీఆర్ఎస్ నాయకుడు రాజా వరప్రసాద్ కు కాంగ్రెస్ యువ నేతలు హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆదివాసి కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ శ్రీను నాయక్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి విమర్శలు చేయాలనుకునే స్థాయి రాజా వరప్రసాద్ కు లేదని స్పష్టంచేశారు.రాజా వరప్రసాద్ "ఓసి మత్తులో" ఉన్నారని, సీఎం రేవంత్ రెడ్డి పై అవాకులు చవాకులు,మాట్లాడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని కూర్చొని విమర్శలు చేస్తున్న రాజా వరప్రసాద్ వ్యాఖ్యలు అవివేకమని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆస్తి ప్రజల సొమ్ముతో నిర్మించబడినది, కాబట్టి ఇది ప్రైవేట్ జాగీరు కాదని చెప్పారు.లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం మాజీ ఎమ్మెల్యే అంజయ్య చేసిన పోరాటాన్ని గుర్తు చేస్తూ, టీఆర్ఎస్ పాలనలో చేసిన హామీలపై ప్రశ్నించారు. రాజా వరప్రసాద్, గతంలో కాంగ్రెస్ మరియు కమ్యూనిస్టుల మీద తప్పుడు కేసులు వేయించిన సందర్భాలను కూడా ప్రస్తావించారు.శ్రీను నాయక్ చివరగా, రాజా వరప్రసాద్ ప్రజా సంఘాలు, కమ్యూనిస్టుల పట్ల గౌరవాన్ని కలిగి ఉండాలని, లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దేవగిరి నవీన్, వినోద్ నాయక్, వేణు నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ రామకృష్ణ దేవాలయంలో మహిళలచే కుంకుమార్చన కార్యక్రమం

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో నీ శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో మంగళవారం రోజున శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దేవాలయంలో మహిళా చే కుంకుమార్చన కార్యక్రమం అలాగే అన్నదాన కార్యక్రమం ఎంతో ఘనంగా చేయడం జరిగింది అలాగే దేవాలయ ప్రాంగణంలో చైర్మన్ చేతులతో మొక్కలు నాటడం జరిగినదిఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం , సింగిల్విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి దేవాలయ అధ్యక్షుడు సురుకంటి మహేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పాశం సంజయ్ బాబు బడుగు మాణిక్యం కనకా రెడ్డి కానుక శేఖర్ ముదిరాజు ఉష్కాగుల రమేష్ చింతల సుధాకర్ పాలడుగు వెంకటేశం పిల్లలమర్రి మధుసూదన్ శ్రీనివాస్ రెడ్డి కౌన్సిలర్ లింగస్వామి గట్టు పవన్ అనురాధ రామిరెడ్డి ఉయ్యాల పల్లవి సిల్వేరు శ్రీశైలం మనుకుంట్ల జంగయ్య రాంప్రసాద్ డాక్టర్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేసినారు.

# వరి ధాన్యం కొనుగోలుపై సమీక్షా సమావేశం.

**ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. (కరుణాకర్ ). అక్టోబర్. 08.24**





వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని విడివిడిగా సంచుల్లో నింపాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాక్స్ సి.ఈ. ఒ. లు, ఐ.కే. పి. సెంటర్ ఇన్చార్జి లు, వ్యవసాయ శాఖ వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు లకు ధాన్యం కొనుగోళ్ల పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చే ధాన్యం ను పరిశీలించి సన్న రకం, దొడ్డు రకం లను విడివిడిగా నింపాలని తెలిపారు. ప్రతీ సంచిపై సెంటర్ కోడ్, జిల్లా కోడ్ వేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, టెంట్, గన్నీ బ్యాగ్స్ తదితర ఏర్పాట్లు ముందస్తుగా చేసుకోవాలని అన్నారు. వర్షాల వలన ధాన్యం తడిసి పోకుండా ఉండేందుకు ప్రతీ కేంద్రంలో టార్పాలిన్ అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని తెలిపారు. కొనుగోలు చేశాక ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని అన్నారు. ప్రతీ సంచీపై యూనిక్ నెంబర్ వేయడం జరుగుతుందన్నారు. ఏదైనా వేరైటీ సమస్య ఏర్పడినపుడు సంబంధిత వ్యవసాయ అధికారులను అడగాలని తెలిపారు. ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సెంటర్ లలో నిల్వ చేయరాదని అన్నారు. రైతుల నుండి అవసరమైన ధృవీకరణ పత్రాల జీరాక్స్ కాపీలను తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ళ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తగా, విజయవంతంగా కొనుగోళ్ళ చేయాలని తెలిపారు. అంతకు ముందు ధాన్యం తేమ శాతం, ధాన్యం పరిశీలన వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, సహాయ పౌర సరఫరాల అధికారి నరసింహ రావు, జిల్లా సహకార అధికారి , తదితరులు పాల్గొన్నారు.

# దంతన్ పల్లిలో నీటి సమస్యను తీర్చిన చింతల వెంకట్రాంరెడ్డి.

**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 08:**



మెదక్ జిల్లా.శివంపేట మండలం, దంతన్ పల్లి గ్రామంలో గ్రామ ప్రజలు నీటి సమస్య ఉందని చెప్పడంతో గ్రామ ప్రజల మాట కొరకు తన సొంత నిధులతో అక్షరాల 30,000 వేల రూపాయల విలువ గల సింగల్ పేస్ బోరు,మోటర్, షటర్, కేబుల్, పైప్ గ్రామస్తులు ద్వారా గ్రామానికి పంపించి నీటి సమస్య తీర్చిన ఆపద్బాంధవుడు, శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి కి గ్రామస్తులు సంతోషంతో కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు లింగం యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు యువత, గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా తపాల వారోత్సవాలు

**ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్**



హుజూరాబాద్ తపాల శాఖ వారోత్సవాలు ఈనెల 7 నుండి 11 వరకు దేశమంతటా నిర్వహించడం జరుగుతుందని, ఈ నేషనల్ పోస్టల్ వీక్ లో భాగంగా హుజురాబాద్ ప్రధాన తపాలా కార్యాలయంలో జాతీయ ఫిలాటెలీ దినోత్సవంను హుజురాబాద్ అసిస్టెంట్ సూపర్డెంట్ ఏ మోహన్, హుజురాబాద్ పోస్ట్ మాస్టర్ పి అమర్నాథ్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫిలాటెలీ స్టాంపులను ప్రదర్శనకు ఉంచారు. కింగ్స్ ఆఫ్ హాబీగా "స్టాంపులు సేకరించడం (ఫిలాటెలీ)" అని మోహన్ తెలిపారు. ఈ స్టాంపుల ప్రదర్శనకి విచ్చేసిన విద్యార్థులకు ఫిలాటెలీ గురించి వివరించి, విద్యార్థులతో 20 ప్రశ్నలతో కూడిన ఫిలాటెలీ ఎగ్జామ్ నిర్వహించారు. పరీక్షా అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపర్డెంట్ ఏ మోహన్, హుజురాబాద్ పోస్ట్ మాస్టర్ పి అమర్నాథ్ రెడ్డి, మిగతా తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయంలో అన్నదానం.




కామారెడ్డి. ప్రజాగొంతుక ప్రతినిధి. (కరుణాకర్ )అక్టోబర్. 08.24

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కల్కి నగర్ లో గల శ్రీ పరంజ్యోతి భగవతి భగవానుల ఆలయంలో మంగళవారం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది నేటి కార్యక్రమానికి అన్నదాతలుగా గడ్డమీది సురేఖ శ్రీనివాస్ గాంధారి,ఎర్ర స్రవంతి సుజిత్ రెడ్డి వడ్లూర్ ఎల్లారెడ్డి,అంకరాజు స్వప్న కిషోర్ కుమార్ కామారెడ్డి దంపతులు ముందుకు రావడం జరిగిందని వారికి కల్కి మానవ సేవా సమితి తరపున సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.అన్నదాన కార్యక్రమానికి దాతలు ముందుకు రావాలని ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ అన్నదాన కార్యక్రమానికి 350 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించడం జరిగిందన్నారు.అన్నదానం చేయాలనుకున్న వారు మరిన్ని వివరాల కోసం ఎర్రం చంద్రశేఖర్ ను 98496 01438 ను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రం చంద్రశేఖర్, శ్రీనివాస్,ఎర్రం విజయ్ కుమార్,వినోద్ ఆలయ సేవకులు పాల్గొనడం జరిగింది.

# గల్ఫ్ బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ భరోసా

జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్



ప్రజాగొంతుక.
ప్రతినిధి.కామారెడ్డి.(కరుణాకర్./బీబీపేట్,అక్టోబర్బీ08, 24.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గల్ఫ్ కార్మికులకు హామీ ఇచ్చిన విధంగా గల్ఫ్ లో మరణించిన బాధిత కుటుంబాలకు రూ 5 లక్షల ఆర్థిక సాయం అందజేసే 216 జీవోను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసినందుకు జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిసారిగా గల్ఫ్ ప్రాంతాల్లో పనిచేస్తున్న వలస కార్మికుల సంక్షేమం కోసం ఈ విధమైన ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి ప్రజా భవన్ లో "ప్రవాసి ప్రజావాణి" పేరిట పిర్యాదులను స్వీకరించే కార్యక్రమం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిదన్నారు తెలంగాణ గురుకులాల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు సీట్లలో ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం గల్ఫ్ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందనడానికి ఇదే నిదర్శనమన్నారు గల్ఫ్ కార్మిక సమస్యలపై, వారి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు.గల్ఫ్ దేశాల్లో పనిచేస్తూ 2023 డిసెంబర్ 7 తర్వాత ఏ కారణం చేతనైనా మరణించిన కార్మికుడి కుటుంబాలకు ఈ పరిహారం వర్తిస్తుందని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేయడం హర్షణీయమన్నారు.గల్ఫ్ కార్మికుల కుటుంబాల కష్టాలు తెలిసిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి వర్గానికి,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

# బాక్సింగ్ పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థికి ఘనంగా సన్మానించారు




ప్రజా గొంతుక న్యూస్
మహమ్మదాబాద్ అక్టోబర్ 8

మహమ్మదాబాద్ మండలంలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన జోగు వైష్ణవి బాక్సింగ్ సబ్ జూనియర్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించింది. పిన్న వయసులోనే బంగారు పతకం సాధించడం పట్ల మహబూబ్ నగర్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు దోమ వెంకటేష్ చౌదర్ పల్లి లో విద్యార్థిని అభినందించి, తల్లిదండ్రులను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో. కతలయ్య టీచర్, కాశీనాథ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు,మహా అన్నప్రసాదం

30 సంవత్సరాల నుండి రవి ఠాగూర్ తర్వాత తన కుమారులు రాజేష్ ఠాగూర్ రాకేష్ ఠాగూర్ అమ్మవారి కి పూజలు ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని 24వ వార్డు గణేష్ నగర్ లోని వంశపర్వంగా తండ్రి రవి ఠాగూర్ కుమారులు, రాజేష్ ఠాగూర్, రాకేష్ ఠాగూర్ వీరి ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలు నుండి మహారాష్ట్రలోని నాగపూర్ నుండి దుర్గామాత అమ్మవారిని తీసుకువచ్చి తమ కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహిస్తున్నారు. భవాని మాల వేసిన భక్తులతో అమ్మవారికి పూజలు నిర్వహించినారు, అనంతరము మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు, ఈ కార్యక్రమానికి ఎమ్మార్వో రమేష్, మున్సిపాలిటీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి మల్లేష్, వార్డ్ కౌన్సిలర్ సాయిని రమ కుమారుడు రవి, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి రాజేష్ ఠాగూర్, బిజెపి పట్టణ కార్యదర్శి రాకేష్ ఠాగూర్, కార్యదర్శి మోడం రాజు, నాంపల్లి అనిల్, ఎండి రాజ్, విజయేందర్, నాగపురి విజయ్, ఎండి ఫర్ మొహమ్మద్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వారికి అమ్మవారి దయ ఎల్లవేళలా ఉండాలని అష్ట ఐశ్వర్యాలు కలగాలని, అమ్మవారి కృప ఎల్లవేళలా ఉండాలని వచ్చిన భక్తులు కోరినారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం అమలుకు కృషి చేస్తా

ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



తెలంగాణ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ, సిరిసిల్ల బార్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటరు నమోదుపై వారికీ పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల ప్రధాన డిమాండ్ అయిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుకు తన వంతు కృషి చేస్తానని, ఈ అంశము ఇప్పటికే ప్రభుత్వం దృష్టిలో ఉందని, ప్రతిపాదిత చట్టం త్వరలో వాస్తవరూపం దాల్చుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా యువ న్యాయవాదులకు 5వేల రూ. గౌరవ వేతనం ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. చాలా చోట్ల కోర్టులు అద్దె భవనాల్లో కొనసాగుతుందని కనీస మౌలిక సదుపాయాలు లేక న్యాయవాదులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పక్క భవనం కోసం తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జానకిరామ్

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మార్వాడి సోదరులు ప్రతిష్టించిన దుర్గమాత అమ్మవారిని ఎఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,కుల్కచర్ల మాజీ సర్పంచ్ డాక్టర్ జానకిరామ్ చౌహన్ సందర్శించి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జానకిరామ్ చౌహన్ మాట్లాడుతూ దుర్గా దేవి అమ్మవారి ఆశీస్సులు పరిగి నియోజకవర్గ ప్రజలందరిపైన ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు.అదేవిధంగా ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. గ్రామంలోని ప్రజలంతా తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని భక్తి శ్రద్దలతో పూజించి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెడికల్ శ్రవణ్ కుమార్, మార్వాడి రాకేష్ తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో కార్మికులకు వైద్య సేవలు

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



జమ్మికుంట ప్రభుత్వ ఆస్పత్రిలో జమ్మికుంట మున్సిపల్ కార్మికులకు స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా నేత్ర వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.అనంతరం ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని వారికి మహిళా ఆరోగ్య కిట్ అందించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, స్థానిక కౌన్సిలర్ దిడ్డి రాము ,మేనేజర్ రాజిరెడ్డి,అప్తమాజిస్ట్ జలెందర్, సూపరిండెంట్ శ్రీకాంత్ రెడ్డి,సూపర్వైజర్ మోహన్ రెడ్డి,మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ మహేష్, ఆసుపత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు...

# లక్ష్మీదేవి అవతారంలో దుర్గామాత

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడ్,



శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు మండలంలోని వివిధ గ్రామాల్లో అత్యంత వైభవంగా జరిగాయి. మంగళవారం మండల కేంద్రంలోని రామాలయం వద్ద శ్రీరామ యూత్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని మండల కేంద్రానికి చెందిన నాయకులు గాలి కొండల్ గౌడ్ లక్ష్మీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజ లు- నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాలి శ్రీను, జాల పెద్ద సత్తయ్య, రావుల శ్రీనివాస్, రావుల పుల్లయ్య, శ్రీరామ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఏసిపి చేతుల మీదుగా యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ సిడి ఆవిష్కరణ...!

సాహితి ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించిన ఏసిపి శ్రీనివాస్ జి- మాదకద్రవ్యాల నిర్ములనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



సాహితి ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన పాటల సీడీని హుజరాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ, చేతుల మీదుగా ఫౌండేషన్ కోఆర్డినేటర్లు కొండం శ్రీధర్ రెడ్డి, మహమ్మద్ అంకుస్, ఆధ్వర్యంలో ప్రముఖ కవి గాయకుడు రచయిత మేకల నవీన్ కుమార్ రాసి పాడిన " భరతమాత ముద్దుబిడ్డ లారా దేశాన్ని కాపాడే పౌరులారా " అనే పాటల సిడిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాహితీ ఫౌండేషన్ చేస్తున్న సామాజిక కార్యక్రమాలను ఎసిపి శ్రీనివాస్ జి, అభినందించారు, భవిష్యత్తులో సమాజ చైతన్యం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని తమ వంతుగా సహకారం అందిస్తామని ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీక్ , నవీన్, పాల్గొన్నారు.

# దుర్గ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు

అమ్మవారిని దర్శించుకున్న రిపోర్టర్ అంబాల శ్రీరామ్ లక్ష్మి దంపతులు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని మండలంలో ని మడిపల్లి గ్రామంలో దుర్గ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో గ్రామ చావడి ఆవరణంలో ప్రతిష్టించిన అమ్మవారు మంగళవారం రోజున మహిళలు భక్తిశ్రద్ధలతోని నిర్వహించి అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.పురోహితులు రాజు అయ్యగారు తెలియజేశారు. ఆది పరాశక్తి అమ్మవారి విశిష్టతను గ్రామస్తులకు వివరిస్తూ..సాక్షాత్తు పరమేశ్వరుడికి బిక్ష పెట్టిన అన్నపూర్ణాదేవిని ధ్యానిస్తే ధనధాన్యవృద్ధి,ఐశ్వర్య సిద్ధి కలుగుతుందని,అన్నం పరబ్రహ్మ స్వరూపమని,సకల జీవరాశికి ఆహారాన్ని ప్రసాదించాలని అన్నపూర్ణా దేవిని వేడుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిపోర్టర్ అంబాల శ్రీరామ్ లక్ష్మి దంపతులు, కస్తూరి ప్రవీణ్ దేవు నూరి లోకేష్ రేళ్ళ లోకేష్ విక్రమ్ అంబాల వినయ్ దూడపాక దినేష్ గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ ఓటర్ జాబితా రూపాకల్పన.

:రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డిలి

నవంబర్ 6 లోపు గ్రాడ్యుయేట్, టీచర్స్ స్థానాల ఎమ్మెల్సీ స్థానాలకు ఓటర్ నమోదు గడువు


ఎమ్మెల్సీ ఓటర్ దరఖాస్తు గడువు పై విస్తృత ప్రచారం నిర్వహించాలి

అర్హులైన ప్రతి ఉపాధ్యాయుడు, పట్టభద్రులు మరోసారి కొత్తగా తమ ఓటును నమోదు చేసుకోవాలి

డిసెంబర్ 9 లోపు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా పై అభ్యంతరాల స్వీకరణ

గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లా కలెక్టర్ కు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించిన సీఈఒ






ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. అక్టోబర్. 08.24.ల

రాష్ట్రంలో త్వరలో ఖాళీ కానున్న టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ జాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం పక్కాగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి నాగిరెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లాల కలెక్టర్ లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి మెదక్- నిజామాబాద్- అదిలాబాద్- కరీంనగర్ జిల్లాల ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు, వరంగల్- ఖమ్మం -నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానం తేది29.3.2025 న ఖాళీ కానున్నందున, వీటి భర్తీ కోసం ఓటరు జాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం చేపట్టాలని కలెక్టర్లకు సీఈఓ ఆదేశించారు. ఓటర్ నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ స్థానాలు, ఓటర్ నమోదు పై అక్టోబర్ 16, అక్టోబర్ 25న వార్త పత్రికలలో నోటీసు జారీ చేయాలని అన్నారు. ఈ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు , పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితాలను ఎన్నికల ముందు ప్రతిసారి కొత్తగా తయారు చేస్తామని, గతంలో ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వ్యక్తులు కూడా తప్పనిసరిగా ఉపాధ్యాయులు ఫారం 19 ప్రకారం, పట్టభద్రులు ఫారం 18 ప్రకారం నూతనంగా దరఖాస్తును నవంబర్ 6 లోపు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. నవంబర్ 1,2024 ముందు 6 సంవత్సరాలలో కనీసం మూడు సంవత్సరాల పాటు సెకండరీ స్కూల్ కంటే తక్కువ స్థాయి కాకుండా విద్యా బోధనలో నిమగ్నమై ఉన్న ఉపాధ్యాయులు, నవంబర్ 1,2024 కంటే 3 సంవత్సరాల క్రితం (1 నవంబర్ 2021) నాటికి డిగ్రీ లేదా సమాన స్థాయి విద్య పూర్తి చేసుకున్న పట్టభద్రులు ఓటరుగా నమోదు కావడానికి అర్హులని తెలిపారు. అర్హులైన ఉపాధ్యాయులు, పట్ట భద్రులు తమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్లను జత చేస్తూ ఫారం 19 ప్రకారం తహసిల్దార్ కార్యాలయం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నందు మాన్యువల్ గా లేదా %ఎవశీవశ్రీఖఅస్త్రుఖఋ.అఱఎ.అఅ% అనే వెబ్ సైట్ లో ఆన్లైన్ ద్వారా నవంబర్ 6 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు నవంబర్ 23 న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించాలని, డిసెంబర్ 9 లోపు డ్రాఫ్ట్ జాబితా పై అభ్యంతరాలను స్వీకరించి డిసెంబర్ 25 లోపు పరిష్కరించాలని, డిసెంబర్ 30న తుది ఓటర్ జాబితా ప్రచురించాల్సి ఉంటుందని అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు గడువు పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, జిల్లాలోని డిగ్రీ ప్రొఫెషనల్ కాలేజీల , ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు , అర్హులైన పట్టభద్రులు తప్పనిసరిగా ఓటర్ గా నమోదు చేసుకునేలా చూడాలని అన్నారు.అనంతరం ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఓటరు జాబితా రూపొందించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాల పై కలెక్టర్లకు శిక్షణ అందించారు.

# పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పైడిపల్లి చంద్రమోహన్.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్




జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన పైడిపల్లి చంద్రమోహన్, పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఓదెల మండలం గుంపుల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న పైడిపల్లి చంద్రమోహన్,ను పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ నెల 7, 8 వ తేదీల్లో హైదరాబాద్ లో జరిగిన సంఘమ్ 35 వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో చంద్ర మోహన్, నియామకం అయ్యారు .ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సమస్యల పరిష్కారానికి తన వంతు ప్రయత్నం చేస్తానని నాకు ఈ అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కర్రు సురేష్ , గండు కృష్ణమూర్తి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యక్ష పదవితో నాపై మరింత బాధ్యత పెరిగిందని రాబోయే రోజుల్లో ఉపాధ్యాయుల సమస్యలపై పిఆర్ టి యు, పక్షాన పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చంద్రమోహన్ విలేకరుల సమక్షంలో తెలిపారు..

# సీఎం కి పోస్ట్ ద్వారా లేఖ

దళిత బందు నిధులు విడుదల చేసి దళిత కుటుంబాలను ఆదుకోవాలి సీఎం కి పోస్ట్ ద్వారా లేఖని పంపిన మాజీ జడ్పీటీసీ డాక్టర్.శ్రీరామ్ శ్యాం

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్




హుజరాబాద్ నియోజకవర్గం రెండవ విడత దళిత బంధు నిధులను విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి పోస్ట్ ద్వారా వినతి పత్రం పంపడం జరిగింది.ఈ సందర్భంగా జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్.శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం హుజురాబాద్ నియోజకవర్గం దళిత బంధు పైలెట్ ప్రాజెక్టును ఏర్పాటు చేయడం జరిగింది.అందులో భాగంగా ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయల చొప్పున నిధులను అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించారని వారు గుర్తు చేశారు. కొంతమంది లబ్ధిదారులకు మాత్రమే 10 లక్షల రూపాయల మొత్తం నిధులను కేటాయించారు. మిగతా కొంతమంది దళిత కుటుంబాలకు కేవలం ఐదు లక్షల రూపాయలు మాత్రమే అందాయని వారు గుర్తు చేశారు. మిగతా ఐదు లక్షల రూపాయలు కేటాయించవలసిందిగా దళిత కుటుంబాలు కరీంనగర్ జిల్లాకు సంబంధించిన అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన వారికి న్యాయం జరిగే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.దళిత కుటుంబాలు 5 లక్షల రూపాయలతో అనేక వ్యాపారలు కొనసాగిస్తున్నారని వాటి మూలంగా ఎక్కువ మొత్తంలో ఆదాయం రాకపోవడం మూలంగా వారు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని వారు గుర్తు చేశారు.హుజురాబాద్ నియోజకవర్గం దళిత బంధు కుటుంబాలు రెండవ విడత నిధులను విడుదల చేయవలసిందిగా అనేకసార్లు రాస్తారోక అనేక కార్యక్రమాలు చేసినప్పటికీ కూడా అధికారులు స్పందించకపోవడం శోచనీయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రెండోవ విడత దళిత బందును వెంటనే విడుదల చేయవలసిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరడం జరిగింది.

## ఎన్టీఆర్ నగర్ బతుకమ్మ రోడ్డుకు మరమ్మత్తులు

వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆదేశానుసారం రోడ్డు మరమ్మతులు
వరంగల్, అక్టోబర్ 08 (ప్రజా గొంతుక):



వరంగల్ 14వ డివిజన్ ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ గ్రామంలో వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు ఆదేశానుసారంగా డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన – సారయ్య, మరియు 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కో–ఆర్డినేటర్ అడుప మహేష్, స్పందించి ఎన్టీఆర్ నగర్ బతుకమ్మ రోడ్డుకు జెసిబి ద్వారా రోడ్డు మరమత్తులు ఎన్టీఆర్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వంలో బతుకమ్మ వేడుకలు తోటి ఆడపడుచులకు సంతోషంగా లేదని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో బతుకమ్మ పండగ సందర్భంగా ఆడపడుచులకు ప్రత్యేకంగా గుర్తింపునిచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ గ్రామ అభివృద్ధి కమిటీ కొత్తపెల్లి యాదగిరి, పల్లెపాటి రమేష్, యూత్ అధ్యక్షుడు కస్తూరి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కల్మషం లేని స్నేహం కోసం ఎల్లప్పుడు నా గుండెల్లో మీరందరూ - సమ్మయ్య గౌడ్ చిలువేరు

మనందరి జ్ఞాపకాన్నిచ్చే ఫోటో ఫ్రేమ్ పంచే అవకాశం నాకిచ్చినందుకు ధన్యుడను....సమ్మిగౌడ్
ప్రజాగొంతుక/ కేసముద్రం/ అక్టోబర్/ 8






కేసముద్రం మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో %ంంఎ% 1997–98 బ్యాచ్ స్నేహితులకు వారి బాల్య మిత్రులు చిలువేరు సమ్మయ్య గౌడ్ క్లాస్మేట్స్ అందరూ కలిసి దిగిన ఫోటో ను అధ్యక్షులు శాగంటి రాములు,ప్రధాన కార్యదర్శి వెంకట్ కన్నా, కోశాధికారి గొట్టం లక్ష్మణ్ మరియు సభ్యుల సమక్షంలో 131 మంది బాల్య మిత్రులకు అందజేశారు.కాగా వీరి సంఘం 2006 లో ఏర్పాటు చేసుకున్నారు.ఈ సందర్భంగా సమ్మిగౌడ్ మాట్లాడుతూ,అమ్మ ప్రేమ, స్నేహం ఈ రెండే జీవితంలో ముఖ్యం,తరాలు మారినా చెరిగిపోని అందమైన స్వప్నం స్నేహం,దూరం పెరిగినా, దేశం దాటినా మరిచిపోలేని మధుర జ్ఞాపకం స్నేహం,సారుప్య భావాలు గల వ్యక్తుల మధ్య చిగురించే కుసుమం స్నేహం, కాలాలు మారినా, కష్టాల చీకట్లో నీడ లా తోడు గా నిలిచేది స్నేహం,జీవిత చరమాంకం వరకు మనకు అమృత జల్లులు పంచె గొప్ప బంధం స్నేహం !!ఇలాంటి బాల్య స్నేహం మీతో గడిపిన మధుర క్షణాలు జీవిత సుకృతంమన %బాజ% క్లాస్మెట్ లు అందరం జూన్ 23 వ తారీకున మనమందరం కలిసి మన బాల్య జ్ఞాపకాలను పంచుకున్న తీరు అమోఘం ,అనిర్వచనీయం.... మన ఉపాధ్యాయులను గౌరవించుకున్న ,సత్కరించుకున్న తీరు వారి జీవితం లో తృప్తినిచ్చే మధుర క్షణం.మనమందరం కలివిడితో ఆ రోజు గడిపిన రోజు నా జీవితంలో మర్వని రోజు....ఈ రోజు ఉన్నవాడు..మరు క్షణానికి ఏమైతాడో ఏమో అలాంటి తరుణంలో మన మదరం కల్సి దిగిన ఫోటో ఒక అందమైన జ్ఞాపిక ....ఆ మరవని రోజు క్షణం ఎల్లప్పుడూ మన వెంటే ఉండాలని మన జ్ఞాపకాన్ని బందించిందే ఈ ఫోటో మనందరి ఇండ్లలో ఆ జ్ఞాపిక పదిలం...ఆ జ్ఞాపికను బహుకరణగా 131 మంది మన మిత్రులందరికీ పంచే అవకాశం నాకిచ్చినందుకు నాకు పూర్వ జన్మ సుకృతం గా భావిస్తున్నాను. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శాగంటి రాములు,ప్రధాన కార్యదర్శి వెంకట్ కన్నా,కోశాధికారి,గొట్టం లక్ష్మణ్,సభ్యులు గొట్టం సుభాష్, గొట్టం సతీష్, బుల్లోడు చందర్, పులిగిల్ల కిరణ్, కొండబోయిన అశోక్, యాకూబ్ పాషా, బాలాజీ, మేనక, కవిత, శారద, సునీత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు..

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :







మండలంలోని పెండింగ్ లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ జూలపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలు ,ప్రజావాణి, వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై రివ్యూ నిర్వహించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు.మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చే దరఖాస్తులు, ప్రజా పాలన కింద హైదరాబాద్ నుంచి వచ్చే దరఖాస్తులు ప్రాధాన్యత కల్పిస్తూ పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మండల తహసిల్దార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విధ్యార్థిని విధ్యార్థులకు, యువతకు ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్ పోటీలకు ఆహ్వానం

పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




శాంతి భద్రతల మరియు సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి, పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 నాడు జరుగు " పోలీస్ ఫ్లాగ్ డే " సందర్భంగా పోలీస్ రిలేటెడ్ అంశం మీద ఫోటో గ్రఫీ, షార్ట్ ఫిలిం తీయడానికి రామగుండము పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో ఆసక్తి గల యువతక ఔత్సహిక ఫోటోగ్రాఫర్లు ముందుకు రావాలని పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ ., ఐజి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే తీసిన (3) ఫోటోలు,తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20 వతేదీ సాయంత్రంలోగా కమీషనరేట్ పోలీస్ కార్యాలయంలో ఎస్ఐబి ఇన్స్పెక్టర్ కార్యాలయం లేదా పోలీస్ పిఆర్వో కి అందజేయాలన్నారు. ఇట్టి షార్ట్ ఫిలిం 3 నిమిషాలు మించకూడదు, 10 %ఇ% 8 సైజ్ ఫోటోలను ,షార్ట్ ఫిలింను పెన్ డ్రైవ్ లో మీ యొక్క పూర్తి వివరాలతో అందజేయలని, కమీషనరేట్ స్థాయిలో సెలెక్ట్ అయిన మూడు షార్ట్ ఫిలింలను, ఫోటోలను రాష్ట్ర స్థాయి పోటీల గురించి డీజీపీ ఆఫీస్ హైదరాబాదుకు పంపించడం జరుగుతుందన్నారు.మరిన్ని వివరాల కోసం 8712656596, 8712656587 నెంబర్ల ద్వారా సంప్రదించాలన్నారు.

## హ్యాట్రిక్ విజయాన్ని అందించిన హర్యానా ప్రజలకు కృతజ్ఞతలు

నున్నా రవికుమార్ ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం





పాలేరు నియోజకవర్గం కూసుమంచిలో భారతీయ జనతా పార్టీ హర్యానాలో విజయం సాధించిన సందర్భంగా విజయోత్సవాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలేరు అసెంబ్లీ అభ్యర్థి నున్నా రవికుమార్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ హర్యానా ప్రజలు మూడో సారి భారతీయ జనతా పార్టీ కి అవకాశం ఇచ్చి డబల్ ఇంజన్ సర్కారు ద్వారా మరింత అభివృద్ధి జరుగుతుంది అని నమ్మకంతో నరేంద్ర మోడీ పై నమ్మకంతో భారతీయ జనతా పార్టీపై నమ్మకంతో ఓట్లు వేసిన హర్యానా రాష్ట్ర ప్రజలకు గెలిసినటువంటి ఎమ్మెల్యేలకు శు భాకాంక్షలు ఎంతో విశ్వాసంతో భారతీయ జనతా పార్టీ విజయం కోసం పార్టీ కార్యకర్తలు నిబద్ధతతో అహర్నిశలు శ్రమించి విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కూసుమంచి సెంటర్లో టపాసులు పేల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గడ్డం వెంకటేశ్వర్లు జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు రవి రాథోడ్ జిల్లా నాయకులు బెల్లం మురళి దాసరి వెంకటేశ్వర్లు మండల ప్రధాన కార్యదర్శి నరేష్ వెంకన్న బద్దం వెంకట్ రెడ్డి గుండా ఉపేందర్ రెడ్డి భద్రయ్య పిట్టల వేణు గుండా విజయ్ పాల్ రెడ్డి దాసరి దుర్గయ్య కీర్తి ప్రభాకర్ సిత్తారి శేఖర్ మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## భూ కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




మంథనిలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి అవసరమైన భూ కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో మంథని అభివృద్ధి పనులకు భూ కేటాయింపులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథనిలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు అవసరమైన భూ కేటాయింపుప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అభివృద్ధి పనులకు గుర్తించిన ప్రభుత్వ భూములను సంబంధిత శాఖలకు బదలాయించాలని కలెక్టర్ పేర్కొన్నారు.మంథనిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి 3 ఎకరాలు, తహసిల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, రోడ్లు భవనాల శాఖ కార్యాలయం భవనాల నిర్మాణాలకు 2 ఎకరాల 21 గుంటలు, కళాభారతి నిర్మాణానికి 8 గుంటలు, కమ్యూనిటీ హాల్ భవనం, ఆర్ %డ%బీ అతిథి గృహం నిర్మాణానికి ఎకరం, విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి 30 గుంటలు, అడవి సోమనిపల్లిలో సమీకృత గురుకులాల నిర్మాణానికి 25 ఎకరాల ప్రభుత్వ భూమి గుర్తించి సంబంధిత శాఖలకు బదలాయించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.మంథని పట్టణంలో దేవాదాయ శాఖ పరిధిలో అనుకూలమైన భూములు ఉంటే వాటికి ప్రస్తుతం మార్కెట్ విలువను సదరు దేవాలయానికి చెల్లించి అభివృద్ధి పనులకు కేటాయించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమాదేవి, మున్సిపల్ కమిషనర్, ఈఈ ఆర్%డ%బీ భావ్ సింగ్ , తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జైవీర్ రెడ్డికి జన్మదిన శ భాకాంక్షలుతెలియజేసిన హాలియా మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :షేక్ షాకీర్: అక్టోబర్ 08:నాగార్జున సాగర్ నియోజక వర్గం



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజ వర్గం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డికి హార్థిక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన హాలియా మున్సిపల్ చైర్ పర్సన్ సలహాదారులు ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి మరియు కుందూరు వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా ప్రణాళికలు రూపొందించాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**






సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో గ్రామాల అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయతీలకు ఈటిసి హసన్పర్తి ఆధ్వర్యంలో గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికల రూపకల్పన పై శిక్షణ అందించడం జరిగిందని, దీనిని ఉపయోగించుకుంటూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా గ్రామాభివృద్ధి కృషి చేయాలని అన్నారు. ప్రస్తుతం గ్రామాలలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు చేయాల్సిన పనులు గుర్తించాలని, వివిధ శాఖల ద్వారా మన గ్రామానికి వచ్చే నిధులు అంచనా వేస్తూ గ్రామ అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని, గ్రామసభ నిర్వహించి అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు వివరించి ఆమోదింప చేసుకోవాలని, ఆమోదించిన గ్రామ అభివృద్ధి ప్రణాళికలను ఈ గ్రామ పంచాయతీ పోర్టల్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.గ్రామ అభివృద్ధి ప్రణాళికలు క్రమంగా అమలు చేసే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని, వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామ అభివృద్ధి పురోగతిని ప్రతి నెల రివ్యూ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఈ.టి.సి కళాశాల ప్రిన్సిపాల్ విజయా నాయక్, ఎంపీడీవోలు ,పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ భవన నిర్మాణం ఎప్పుడు

ప్రజా గొంతుక ప్రతినిధి //కాల్వ శ్రీరాంపూర్



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రం లో ప్రధాన రహదారి కి ఆనుకొని ఉన్న గ్రంథాలయ భవనము శిథిలమై పెచ్చులు ఊడిపోయి ఎప్పుడు పెచ్చులు ఊడి పడతాయో అనే భయభ్రాంతుల మధ్య పాఠకులు కాలం వెళ్ళదియాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పలువురు పాఠకులు భావిస్తున్నారు. గతంలో భవన నిర్మాణానికి నిధులు మంజూరు అయినప్పటికీ ఆలస్యం జరుగుతుండడంలో ఆంతర్యం ఏంటో తెలియక పలువురు పాఠకులు విమర్శిస్తున్నారు. ప్రస్తుత భవనం అందరికీ అనుకూలంగా ఉండి బ్యాంకుకు వచ్చేవారు గానీ ఏదైనా పనుల నిమిత్తం పాఠకులు ఖాళీ సమయంలో పుస్తకాలు కానీ పేపర్లు కానీ పటించడానికి ఉంది. కానీ గతంలో జడ్పిహెచ్ఎస్ శ్రీరాంపూర్ పాఠశాల ఆవరణలో టెంకాయ కొట్టి స్థల సేకరణ చేయడం జరిగిందని అక్కడ నిర్మించడం వలన కేవలం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పనికి వస్తుంది తప్ప పాఠకులకు ఉంటుందని పలువురు పాఠకులు అభిప్రాయ పడడం జరిగింది. ప్రస్తుతం ఉన్న పాత భవనాన్ని తొలగించి అదే స్థానంలో నూతన భవనాన్ని ఏర్పాటు చేసి పాఠకులకు అందుబాటులో ఉండే విధంగా నిర్మిస్తారని పాఠకులు కోరుకుంటున్నారు.

# నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్ సాంబయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి
:శాయంపేట అక్టోబర్8



హనుమకొండ జిల్లా పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన బిల్ల రాజేశ్వరి పండుగ సందర్భంగా హనుమకొండకు షాపింగ్ నిమిత్తం వెళ్లడం జరిగింది. షాపింగ్ ముగించుకొని తిరిగి స్వగ్రామం వెళ్ళే క్రమంలో పరకాల బస్టాండ్ లో పరకాల డిపోకు చెందిన మొగుళ్ళ పల్లి, జమ్మికుంట ఆర్టీసీ సర్వీస్ బస్సును ఎక్కడం జరిగింది. స్వగ్రామం నాగారం రాగానే రాజేశ్వరి సుమారు 2.5 లక్షల విలువ గలిగిన బంగారు వెండి ఆభరణాలతో పాటు 30 వేల రూపాయల నగదు ఓ సెల్ ఫోన్ కలిగిన బ్యాగును పొరపాటున బస్సులో వదిలి వెళ్లిపోయారు. ట్రిప్పు ముగించుకొని జమ్మికుంట నుంచి తిరుగు ప్రయాణంలో బస్సులో బ్యాగులు గుర్తించిన కండక్టర్ కోడపాక సాంబయ్య బంగారు వెండి ఆభరణాలు నగదు గలిగిన బ్యాగును ఆర్టీసీ పరకాల డిపో అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారి ద్వారా రాజేష్ గారికి అందజేయడం జరిగింది. దీంతో కండక్టర్ సాంబయ్య నిజాయితీపట్ల ఆర్టీసీ అధికారులు, రాజేశ్వరి కుటుంబ సభ్యులతో పాటు పలువురు అభినందిస్తున్నారు.

# స్వాతంత్ర సమర యోధురాలు సామ్రాజ్యం మృతి

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి//మంద అశోక్



బోనకల్ మండలం బ్రాహ్మణ పల్లి గ్రామానికి చెందిన స్వాతంత్ర సమర యోధురాలు మందడపు సామ్రాజ్యం (90)మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. మృతదేహానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ సీనియర్ నాయకులు సూర్యదేవర పామీదత్ లు కలిసి ఎర్రజెండా కప్పి,పూల మాలలు వేసి నివ్వాలర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. సామ్రాజ్యం భర్త మందడపు పుల్లయ్య సిపిఐ నాయకులు గా పనిచేశారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ, తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సొసైటీ డైరెక్టర్ కొంగర రామారావు, శాఖ కార్యదర్శి, సిపిఐ నాయకులు గుడిధ కృష్ణ, వంగాల నరసింహ, ఏలూరి రమేష్, సిపిఎం నాయకులు మందడపు శ్రీనివాసరావు, పారుపల్లి పూర్ణచంద్రరావు, మందడపు రామారావు, కాంగ్రెస్ నాయకులు గంగసాని రాఘవరావు తదితరులున్నారు.

# నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకున్న అదనపు కలెక్టరు శ్యాంప్రసాద్ లాల్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



బ్రాహ్మణ సంక్షేమ సంఘ భవనంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టరు శ్యాంప్రసాద్ లాల్ పెద్దపల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్యతో కలిసి మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఆరవరోజు మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గామాతను దర్శించుకోవడం అనిర్వచణీయమైన అనుభూతిని,ధార్మికతను కలిగించిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం అదనపు కలెక్టర్,ఆర్డీఓను వేదపండితులు సన్మానించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గిరిప్రగడ కిషన్ రావు,నాయకులు వెల్లంపల్లి శ్రీనివాసరావు,ఎర్రబాటి రమాకాంత్,మాచిరాజు లక్షణామూర్తిరావు,పురం సురేష్ చంద్రరావు, గూడెపు పురుషోత్తంరావు,నేదునూరి ప్రభాకర్ రావు,కలవకోట శేషగిరిరావు,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాల గోపాల్ స్ఫూర్తితో పోరాడుదాం పిడిఎస్‌యూ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మానవ హక్కుల నేత, పీడిత ప్రజల గొంతుక డాక్టర్ బాలగోపాల్ వర్ధంతి అక్టోబర్ 8 , 2009 సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణ కేంద్రంలో డాక్టర్ బాలగోపాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాపి డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి జె.గణేష్. మాట్లాడుతూలి డాక్టర్ బాలగోపాల్, పౌర హక్కుల రక్షణ కోసం, మానవ హక్కుల పరిరక్షణ కోసం అవిరామంగా పోరాడారని గుర్తు చేశారు. దేశంలో హక్కుల అమలులో వివక్ష ఏర్పడితే బాలగోపాల్ గొంతుక ప్రజల తరుపున ప్రశ్నించిందని అన్నారు. ఆదివాసీ, దళిత, గిరిజన, మైనారిటీ, బలహీన వర్గాల శ్రేయస్సు కోసం ఆహర్నిశలు శక్తి వంచన లేకుండా పోరాడారని గుర్తు చేశారు. గణిత శాస్త్రంలో డాక్టరేట్ సాధించిన బాలగోపాల్ హక్కుల నేతగా, తత్వవేత్తగా పీడిత ప్రజల గొంతుక గా అనేక వేదికలలో పోరాడారని చేశారు. ప్రజల స్థితిగతులు అభివృద్ధి కోసం, రాజ్యాంగ హక్కులు అందరికీ సమానంగా అందాలని బాలగోపాల్ పరితమించారని అన్నారు. న్యాయవాది గా బాలగోపాల్ పోరాట తీరు ఆదర్శనీయమని అన్నారు. చుండూరు హత్యాకాండలో బాధితుల తరఫున న్యాయపోరాటం చేశారని, హక్కుల పరిరక్షణ కోసం ఆయన రాజీలేని పోరాటాలు నిర్వహించారని కొనియాడారు. బాలగోపాల్ స్ఫూర్తితో నేటి యువతరం దళిత గిరిజన ఆదివాసీ మైనారిటీ బలహీన వర్గాల హక్కుల కోసం ,పీడిత ప్రజల, హక్కుల పరిరక్షణ కోసం పోరాట మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వంశి. నవీన్. వినయ్.లోకేష్. సాగర్. తదితరులు పాల్గొన్నారు

# నిత్యవసర సరుకుల వంటి వాటి పై ధరలు తగ్గించాలి

సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి
లింగాలఘణపురం/ప్రజా గొంతుక న్యూస్



పేద ప్రజల పండుగైన బతుకమ్మ దసరా పండుగా సందర్భంగా నిత్యవసర ధరలు పెంచడాన్ని సీపీఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఎక్స్ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి అన్నారు. మంగళ వారం లింగాలఘణపురం మండలం లోని నెల్లుట్ల గ్రామం లో నకీర్త రాములు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజా రెడ్డి హాజరై మాట్లాడుతూ నిత్యవసర సరుకులు పండుగ రోజు ధరలు, పసుపు, సబ్బులు, సరుపులు, టూత్ పేస్ట్, కొబ్బరికాయలు ఇంకా ఇతర నిత్యావసరాల ధరలు బాగా పెంచడం వల్ల పేద ప్రజలు ఇబ్బందికి గురి అవుతున్నారు. కావున వెంటనే ధరలు తగ్గించాలి. ఈ విషయం లో ప్రజల వైపు నుండి సీపీఐ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ పార్టీ మండల కార్యదర్శి రావుల సదానంద్ మాట్లాడుతూ గ్రామాలలో పార్టీ కోసం కార్యకర్తలందరూ ఐక్యంగా కలసి కట్టుగా పనిచేయాలని రాబోయే స్థానిక ఎన్నికలలో మండలంలో సర్పంచులుగా, వార్డు మెంబర్లు గా ఎదగాలని ఇండ్ల స్థలాలు లేని వారికి ప్రభుత్వం అర్హులైన వారికి ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదిసాయన్న, చీటురి ఎల్లయ కొండబోయిన యాదయ్య, డి సిద్దయ్య, బత్తుల చంద్రశేఖర్, సానిక వీరాస్వామి, పరుషరాములు, ఎర్రయ్య, ఎంకన్న, యాదగిరి రవి,రాజు, శ్రీనివాస్, అంజనేయులు, సుధాకర్,సిహెచ్ రవి, కుమార్ తదితులు పాల్గొన్నారు.

# 10116, రూపాయలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు

**ప్రజా గొంతుక మొదల ప్రతినిధి :**



ఓదెల మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయం లో దుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న కోదండ రామాలయ కమిటీ , దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆరవ రోజు శ్రీ లక్ష్మీదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు, ఈ సందర్భంగా10116, రూపాయలతో అమ్మవారిని అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు దుర్గాదేవి మాలధారణ సభ్యులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హర్యానాలో ముచ్చటగా మూడోసారి అధికారాన్ని కైవసం చేసుకున్న బీజేపీ




**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ మరియు మండల శాఖ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల బస్టాండ్ ప్రాంగణంలో హర్యానాలో ముచ్చటగా మూడోసారి బిజెపి అధికారాన్ని కైవసం చేసుకోవడం మరియు జమ్మూ కాశ్మీర్లో అత్యధిక స్థానాలు బిజెపి గెలవటాన్ని హర్షిస్తూ మిఠాయిలు పంచుతూ, టపాకాయలు పేలుస్తూ హర్షాత్రేఖాలు వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దూడల బిక్షం గౌడ్, రమణగొని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి ,ఆలే నాగరాజు, బాతరాజు సత్యం, దాసోజు బిక్షమాచారి, ఉడుగు వెంకటేశం, కాసుల వెంకటేశం, కట్ట కృష్ణ, ఉబ్బు బిక్షపతి, ఉప్పు ఆంజనేయులు, కా డవేరు పాండు, వనం ధనుంజయ, లగోని పాండు, గుర్రం రవీందర్, అమృతం దశరథ, కాయితి ముత్యాలు, పర్ని శ్రీనివాసరెడ్డి, నల్ల శివప్రసాద్, చికూరి వెంకటేశం, రాజపేట వెంకటేశం, బండారు మహేందర్ రెడ్డి, పోలోజు భాస్కర్, పబ్బతి శేఖర్ గౌడ్, భాతరాజు లింగస్వామి తదితరులు పాల్గొనడం జరిగింది.

### దేశం మొత్తం బిజెపి వైపు చూస్తుంది మోడీతోనే దేశ అభివృద్ధి సాధ్యంల

# హర్యానా గెలుపుతో వెలిజర్లలో సంబరాలు

బిజెపి ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు
దొడల వెంకటేష్ యాదవ్
ప్రజా గొంతుక /షాద్ నగర్



హర్యానా ఎన్నికల ఫలితాలు ప్రీ పోల్స్, ఎగ్జిట్ పోల్స్, మరియు మేధావుల అంచనాలను తలకిందులు చేశాయి. బిజెపి ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షుడు దొడల వెంకటేష్ యాదవ్ ఈ విజయాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా పేర్కొన్నారు. హర్యానా గెలుపు సందర్భంగా ఫరూఖ్ నగర్ మండలంలోని వెలిజర్ల గ్రామంలో బిజెపి నాయకులు విజయోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దొడల వెంకటేష్ మాట్లాడుతూ, లోక్సభ ఎన్నికల సమయంలో బిజెపి మెజార్టీపై వచ్చిన విమర్శలకు హర్యానా ఫలితాలు ఘాటుగా సమాధానమని చెప్పారు. హర్యానా ప్రజలు బిజెపికి విశ్వాసం ఉంచారని, మరోసారి పూర్తిస్థాయి మెజార్టీతో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హర్యానాలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందనే ఊహాలు విఫలమయ్యాయని, ప్రజలు బిజెపి పాలనకు తిరిగి మద్దతు ఇచ్చారని తెలిపారు.

# దుర్గాదేవి పల్లకి సేవ...

గ్రామపంచాయతీ హనుమాన్ దేవాలయ కాలనీ యువత అమ్మవారి మాల ఆధారణ ధరించిన వారి సౌజన్యంతో..



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ దగ్గర శ్రీ శ్రీ హనుమాన్ దేవాలయ కాలనీవాసులు దుర్గాదేవి నవరాత్రులను పురస్కరించుకొని మలాదరణ ధరించిన గుడల సంతోష్ మరియు యువత ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో దుర్గాదేవి పల్లకి సేవను ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయ కార్యనిర్వాహణ అధికారులు పంతుల శివ సంతోష్,కరణం చంద్రకాంత్ రావు,యానగుందే రామ్ రెడ్డి,మాట్లాడుతూ విజయవాడ కనక దుర్గమ్మ ఆశీర్వాదంతో దేవీ నవరాత్రులను పురస్కరించుకొని గ్రామంలోని కొంతమంది యువకులు అమ్మవారి మాలాధారణ భక్తిశ్రద్ధలతో ధరించారు. తొమ్మిది రోజులపాటు కొలువుదీరిన దుర్గాదేవి ఆశీస్సులు గ్రామ ప్రజల పైన ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. మా గ్రామంలో మొదటిసారిగా దుర్గాదేవి అమ్మవారి యొక్క మాలాధారణ ధరించడము చాలా సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా అమ్మవారి పల్లవికి సేవను కనుల పండగ గ్రామ ప్రజలు,యువత సమక్షంలో భజన కీర్తనలతో భక్తిశ్రద్ధలతో ఊరేగింపు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి మలదరణ ధరించిన యువకులు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవాలయం దర్శించుకున్న కేకేసి వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ శ్రీమతి గంగుల అంజలి యాదవ్ కుటుంబ సభ్యులు

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి షేక్ షాకీర్**



తెలంగాణ లోని కరీంనగర్ లో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవాలయం దర్శించుకున్న కేకేసి వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ శ్రీమతి గంగుల అంజలి యాదవ్ కుటుంబ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు

### ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా

# జానకి రెడ్డి నియామకం

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 8
ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా జానకి రెడ్డిని. నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ తెలిపారు ఆయన మంగళవారం నియామక పత్రం అందజేస్తూ ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా జానకి రెడ్డి మాట్లాడుతూ నన్ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై వారికి రావలసిన హక్కులపై పనిచేస్తానని ఆమె అన్నారు

# డీఏ వెంటనే విడుదల చేయాలి

(టిఎస్ఎస్ఏ) తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-



తెలంగాణలో ఉన్న ఉద్యోగులకు రావాల్సిన డీఏలను దసరా కానుకగా ఇవ్వాలని తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ వేం నరేందర్‌రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్, జనరల్ సెక్రెటరీ ప్రేమ్ అన్నారు. డీఏ కోసం రాష్ట్రంలోని ఉద్యోగులు, పెన్షనర్లు ఎదురు చూస్తున్నారని వారు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న డీఏలను ప్రజా ప్రభుత్వంలో దసరా కానుకగా చెల్లిస్తారని నమ్మకంతో ఉద్యోగులు ఉన్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ నేతలు క్రింది అంశాలను శ్రీ వేం నరేందర్‌రెడ్డికి వివరించడం జరిగిందన్నారు.

1. పెండింగ్ లో వున్నా డీఏలను వెంటనే చెల్లించాలిని కోరారు.
2. సద్దుల బతుకమ్మ రోజున సెలవు దినంగా ప్రకటించాలని కోరారు.
3. సచివాలయం లో ఎన్నికలు జరిపించాలని కోరారు.
4. ఉద్యోగుల,పెన్షనర్స్ లో యొక్క బిల్లులను ఆర్థిక శాఖ లో త్వరగా క్లియర్ చేయాలని వారు కోరారు.

రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనుల్లోనూ,అమలు చేసే సంక్షేమ పథకాలలోనూ ఉద్యోగుల పాత్ర కీలకంగా ఉందన్నారు. ఇదే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి డీఏలను ఉద్యోగులకు, పెన్షనర్లకు చెల్లించేలా చూడాలని కోరారు. తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ ప్రస్థావించిన అంశాలపై ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ పై విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే అనుకూల నిర్ణయం తీసుకునేలా చూస్తామని చెప్పారు. ముఖ్యంగా, దసరా పండగ ముగిసిన తర్వాత సచివాలయం ఎలక్షన్లు జరిగేలా చూస్తామని చెప్పారు. దానికి సన్నద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజా ప్రభుత్వంలో నియతృత్వానికి తావు లేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్, జనరల్ సెక్రటరీ ప్రేమ్, వైస్ ప్రెసిడెంట్ బి. రాజేశ్వరి,జాయింట్ సెక్రటరీ కే.స్వామి, ట్రెజరర్ డి.వంశీధర్ రెడ్డి, తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ నాయకులు కిషోర్, కైలాష్, శ్రీకాంత్,మురళి, రాంబాబు,విజయ్,సైదయ్య,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# చటాన్ పల్లిలో బిజెపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

ప్రజల చూపు బిజెపి వైపు
బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి
ప్రజా గొంతుక /షాద్ నగర్




షాద్ నగర్ పట్టణంలోని చటాన్ పల్లిలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రతాపంగా జరిగింది. స్థానిక బిజెపి నాయకుడు అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో సభ్యత్వం నమోదు చేసుకోవడం విశేషంగా ఉంది. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంపై విశ్వాసంతో బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. చటాన్ పల్లిలో ఒక్కరోజులోనే 300 మంది సభ్యత్వం పొందడం మోదీ పట్ల ప్రజలు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని ఆయన చెప్పారు. విష్ణువర్ధన్ రెడ్డి, మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, చేగు సుధాకర్, అత్తాపూర్ మహేందర్ రెడ్డి, రవికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సందీప్, గిద్దెల రమేష్

ప్రజా గొంతుక
బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో ఈగల్ బాయ్స్ ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జిల్లా సందీప్ మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్ పాల్గొనగా వారిని ఈగల్ బాయ్స్ సభ్యులు శాలువాలతో సన్మానించారు. దేశ వ్యాప్తంగా దేవి శరన్నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. దుర్గామాత రోజుకో అవతారంలో దర్శనం ఇస్తుండడంతో దానికి అనుగుణంగా భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు ప్రతీ రోజు వివిధ రూపాల్లో అమ్మవారిని అలంకరిస్తూ తమ భక్తిని చాటి కుంటున్నారు. ఈ సందర్భంగా కర్రె నరేష్, కొండా హరి కృష్ణ , ఈగల్ బాయ్స్ సభ్యులు పాల్గొన్నారు.

# పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## బిఆర్ఎస్ పార్టీ బచ్చన్నపేట మండల కోఆర్డినేటర్ ఫిరోజ్



ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

తెలంగాణలో పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందనీ టిఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ ఫిరోజ్ అన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగకు గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ కానుకగా బతుకమ్మ చీరలు ప్రతి ఇంటి ఆడబిడ్డకు పంపిణీ చేసేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇప్పటివరకు కూడా బతుకమ్మ చీరల ఊసే లేదని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 రూపాయలు ఇస్తానని చెప్పి సంవత్సరం గడిచిన ఇంతవరకు ఆ పథకం అమలే లేదని అన్నారు పెళ్లి అయిన మహిళలకు లక్ష రూపాయలతో పాటు బంగారం ఇస్తానని మాయమాటలు చెప్పి మోసం చేశారని తెలియజేశారు. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు 2లక్షల రుణమాఫీ కొందరికి మాత్రమే చేసి, రైతు భరోసా కాదు కదా ఇప్పటివరకు రైతు బందు కూడా వేయలేదు అని దుయ్యబట్టారు, అలాగే 33 కొర్రీలు పెట్టి రైతు ఋణ మాఫీ, రైతు బంధు ఎగ్గోటాలి అని ప్రభుత్వం అలోచిస్తూదాని, ఎట్టి పరిస్థితిలో ప్రతి రైతుకూ రుణమాఫీ జరిగే వరకు ప్రతి రైతు అకౌంట్ రైతు బంధు జమ అయ్యే వరకు పల్లా రాజేశ్వర్ రెడ్డి, జనగామ గారి ఆధ్వర్యం పార్టీ తరుపున మా పోరాటాలు ఉంటాయి అని తెలియజేశారు., డైవర్ట్స్ రాజకీయాలు మాని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల పథకాలు అమలు చేసేవిధంగా ప్రభుత్వం పని చేయాలని సూచించారు,

# అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యం పట్టివేత.



ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 18 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్ పట్టుకున్న టాస్క్ ఫోర్సు పోలీసులు..రామగుండము పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాసులు ఆదేశాల మేరకు మంగళవారం రోజున పెద్దపల్లి పట్టణం స్థానిక జెండా ప్రాంతంలోని వెంకటేశ్వర కిరాణం యజమానిబైరి లక్ష్మణ్ అనే వ్యక్తి అక్రమంగా పిడియస్ బియ్యన్ని నిల్వ ఉంచారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్సు ఎస్ఐ రాజేష్ , సిబ్బంది తో కలిసి తనిఖీ నిర్వహించగా సుమారు 18 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తదుపరి విచారణ నిమిత్తం పెద్దపల్లి పోలీస్ స్టేషన్ కు అప్పగించారు.

# 108 బోగాల నివేదన

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్





దుర్గాదేవి శరన్నవరాత్రులలో భాగంగా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో శ్రీ దుర్గా దేవి సేవాసమితి ఆధ్వర్యంలో ఆరవ రోజు శాఖంబరి అవతారంలో అమ్మవారికి 108 భోగాలు (నైవేద్యాలు) చెరుకు రాజేశ్వరి శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి నివేదన చేసి భక్తులందరికీ తీర్థప్రసాదాలు స్వీకరించారు అని కమిటీ సభ్యులు తెలియజేశారు

# ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో బోర్ వెల్ ఓదెల లో...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి



ఓదెల మండల కేంద్రంలో హరిపురం గ్రామానికి పోయే రహదారి వద్ద ఉన్న స్మశాన వాటిక వద్ద ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో బోర్ వెల్ అదేవిధంగా మోటారు ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం బోర్ వెల్ మోటర్ ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయని ప్రణాళిక బద్ధంగా గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే తోడుపడుతున్నాడని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్. మాజీ ఎంపిటిసి లు బోడ కుంట చిన్న స్వామి బోడకుంట శంకర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకట్ల మొండయ్య పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ సింగిల్ విండో డైరెక్టర్ చింతం కుమారస్వామి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపతి సదానందం నాయకులు వంగ రాయ మల్లు నాగపురి రవి. కొండ్ర లక్ష్మణ్ రాపల్లి రాజయ్య తీర్థాల రాజారాం వంగ మొ %శీ%డయ్య కానుగంటి శంకరయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లను సక్రమంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

వానాకాలం (ఖరీఫ్) – 2024–25 సీజన్ వరి ధాన్యం (సన్న రకం, దొడ్డు రకం) కొనుగోళ్లను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులు,సిబ్బందిని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు.మంగళవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రైజ్వాన్ బాషా వానాకాలం (ఖరీఫ్) – 2024–25 సీజన్ వరి ధాన్యం (సన్న రకం,దొడ్డు రకం) కొనుగోలుపై ఏఈఓలు,డీపీఎంలు,ఏపీఎంలు

కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, కమ్యూనిటీ కో–ఆర్డినేటర్ లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో రెండు లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని,ఇందులో దాదాపుగా 55 వేల మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానున్నట్లు వివరించారు.అలాగే జిల్లాలో 180 దొడ్డు రకం,116 సన్న రకం వరి ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా సన్న రకం ధాన్యంపై రూ .500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ బోనస్ 48 గంటల్లో (రెండు రోజుల్లో) రైతుల అకౌంట్ లలోకి జమ అవుతుందన్నారు.ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకానికి వేర్వేరుగా రికార్డులను సరైన విధంగా నిర్వహించాలని,మూమెంట్ ప్లాన్ రిజిస్టర్ లను సన్న,దొడ్డు రకానికి వేరుగా నిర్వహించాలన్నారు.ఈ రిజిస్టర్ లలో రైతు పేరు,ఫోన్ నంబర్,సమయం,స్థలం,రైతు సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని,ప్రతి కేంద్రానికి దొడ్డు రకానికి జె.ఎన్(సి – కోర్సు) 1, 2, 3, 4...అని,సన్న రకానికి జె.ఎన్ (ఎస్ – సన్నాలు) 1, 2, 3, 4.... అని ఇలా కోడ్ ను కేటాయించామన్నారు.ఈ కోడ్ ను ప్రతి ధాన్యం బస్తాలపై ఉండాలని,దీనిని ప్రతి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కచ్చితంగా పాటించాలని,దొడ్డు రకానికి పచ్చ దారం,సన్న రకానికి ఎర్ర దారం ఉండాలని,ఏఈఓలు ప్రతి కొనుగోలు కేంద్రాలను సందర్శించాలన్నారు.ఈ రెండు రకాల ధాన్యం తరలింపుకు వేరు వేరుగా రవాణా సౌకర్యం కల్పించాలని,ధాన్యం తేమ శాతం 17 లోపు ఉండాలని,వానల పట్ల అప్రమత్తంగా ఉంటూ రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలన్నారు.సన్న బియ్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని,జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు.ఈ కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని,ఏ కేంద్రంలో అయినా ఈ సన్నాలకు రూ.500 బోనస్ పట్ల అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు,డయల్ గ్రెయిన్ క్యాలిబర్ లు,చెక్ పోస్టులు,టోకెన్ ల జారీ,వేయింగ్ మెషీన్ లు, ప్యాడీ క్లీనర్ లు,తదితరాల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ అవగాహన కార్యక్రమంలో డీఆర్డిఓ వసంత,డీసీఎస్ఓ సరస్వతి,డీఏఓ రామారావు నాయక్,డీఎం సివిస్ హాతీరాం,ఇతర సంబంధిత అధికారులు,సీసీలు,తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు మరమ్మత్తుల కోసం నీటిలో సాహసం

## తెగిన వైరు - అప్రమత్తమైన విద్యుత్ అధికారులు...

### నిండు కుండాలా ఉన్న చెరువు మధ్యలోకి వెళ్లి విద్యుత్ సమస్య పరిష్కారం...

### హర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు...

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం



ఈదురు గాలులకు, ఇటీవలే కురిసిన వర్షానికి బచ్చన్నపేట మండలంలోని కొడవటూర్ చెరువు పై నుండి గుట్టకు వెళ్లే విద్యుత్ లైన్ వైరు తెగి చెరువులో పడటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దింతో వెంటనే అప్రమత్తమైన విద్యుత్ అధికారులు లైన్ మెన్ వెంకటనర్సింహారెడ్డి, అసిస్టెంట్ లైన్ మెన్ పర్శరాములు నిండు కుండలా నిండి ఉన్న చెరువు మధ్యలో కి ఈదుకుంటు వెళ్లి తెగిన వైరును అతికించారు. విద్యుత్ అధికారులు చేసిన సాహస ప్రయత్నాన్ని చూసి అక్కడున్న స్థానికులు అభినందించారు. విద్యుత్ సమస్య ను పరిష్కరించిన అధికారులకు సిబ్బందికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. వారితో పాటు కట్టర్ ఆంజనేయులు, శ్రావణ్, సురేష్ లు ఉన్నారు.బుధవారం 09అక్టోబర్ 2024